నీలగిరి నిత్యపద్యం

బంధువులును రాగ పచ్చని పందిరిన్
వేదమంత్రములన పెళ్ళి జరిగె
ముద్దుముద్దుగాను ముచ్చటగొలుపుచూ
ఆలుమగలునైరి యగ్నిసాక్షి

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 349 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 13-04-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00



విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.





# చర్చలు విఫలం

- అమెరికా-ఇరాన్ మధ్య కుదరని శాంతి ఒప్పందం
- ఇస్లామాబాద్‌లో 21 గంటల పాటు సాగిన మంతనాలు
- బెస్ట్ ఆఫర్ ఇచ్చినా ఇరాన్ అంగీకరించలేదన్న వాన్స్
- అమెరికావి అసంబద్ధ డిమాండ్లని ఇరాన్ నాయకత్వం ఆగ్రహం

**ఇస్లామాబాద్**

పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ వేదికగా అమెరికా, ఇరాన్ మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి. 21 గంటలపాటు సుదీర్ఘంగా చర్చలు సాగినప్పటికీ, శాంతి ఒప్పందంపై ఇరుపక్షాలు ఏకాభిప్రాయానికి రాలేకపోయాయి. దీంతో ఇటీవల కుదిరిన రెండు వారాల తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం భవితవ్యం ప్రమాదంలో పడింది. చర్చలు విఫలం కావడానికి -మిగతా 2 లో



## హెర్మూజ్‌ను దిగ్బంధిస్తాం..

- ఇరాన్‌తో చర్చలు విఫలం కావడంతో ట్రంప్ హెచ్చరిక
- ఇరాన్‌కు టోల్ చెల్లించే నౌకలను అడ్డుకోవాలని నేవీకి ఆదేశం
- దుస్సాహసానికి దిగితే హెర్మూజ్ సుడిగుండాల్లో చిక్కుకుపోతారు
- అమెరికాకు ఇరాన్ గట్టి వార్నింగ్

**వాషింగ్టన్**

ఇరాన్‌తో చర్చలు విఫలం కావడంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక హెచ్చరిక చేశారు. హెర్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. జలసంధి గుండా నౌకల రాకపోకలను యూఎస్ నేవీ తక్షణమే అడ్డుకుంటుందని తెలిపారు. జలసంధిని తెరుస్తామన్న హామీని నిలబెట్టుకోవడంలో ఇరాన్ విఫలమైందని చెప్పారు. ఇరాన్ చర్యల వల్ల అనేక దేశాలు ఇబ్బందులు పడుతున్నాయని విమర్శించారు. సముద్ర మందుపాతరల కారణంగా హెర్మూజ్‌లో ఇప్పటికే నౌకా రవాణా మందగించిందని పేర్కొన్నారు. మందుపాతరలు ఉండొచ్చని వారు చెబుతున్నారని, అలాంటప్పుడు నౌకల యజమానులు ఎందుకు రిస్క్ తీసుకుంటారని ప్రశ్నించారు. మందుపాతరలను ఆసరాగా చేసుకొని జలసంధిని -మిగతా 2 లో

# ఇంటర్‌లో బాలికలదే హవా

## ప్రతిభ చాటిన ప్రభుత్వ విద్యాసంస్థలు

- ఫలితాలు విడుదల చేసిన కె.కేశవరావు
- ఫస్టియర్‌లో 66.20 శాతం, సెకండియర్‌లో 75.34 శాతం
- రెండేండ్ల ఉత్తీర్ణత శాతం 70.60
- మే 13 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

**హైదరాబాద్**

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ఈసారి బాలికలే పైచేయి సాధించారు. ప్రభుత్వ విద్యా సంస్థలు సత్తా చాటాయి. 16 రకాల యాజమాన్యాల పరిధిలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలు రాయగా, అత్యధికంగా 94.03 శాతం ఉత్తీర్ణతతో తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు మొదటిస్థానంలో నిలిచాయి. కాంపోజిట్ యాజమాన్యంలోని విద్యార్థుల్లో ఉత్తీర్ణత 36.71 శాతంతో అతి తక్కువగా ఉంది. -మిగతా 2 లో






## కాళేశ్వరం పనులపై స్టీరింగ్ కమిటీ

- రోజువారి పురోగతిపై ప్రత్యేక అధికారి నియామకం
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**హైదరాబాద్**

కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పునరుద్ధరణ పనుల వేగవంతానికి కల్నల్ పరిక్షిత్ మెహ్రా కన్వీనర్‌గా ఉన్నత స్థాయి స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ కమిటీ వారానికి రెండు సార్లు సమావేశమై ఎప్పటికప్పుడు పనుల పురోగతిని సమీక్షించాలని సూచించారు. రోజు వారి పనులను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డిజైన్ పనులు త్వరితగతిన -మిగతా 2 లో



## 'గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్-2026' లో పాకిస్థాన్‌దే అగ్రస్థానం..

- పపంచవ్యాప్తంగా తగ్గుతున్న హింస.. పాకిస్థాన్‌లో మాత్రం కల్లోలం.
- ఏడాదిలో 1,139 మంది బలి: దశాబ్ద కాలంలోనే అత్యధిక మరణాలు.
- ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్.. ఉగ్రవాదానికి అడ్డాగా మారిన ప్రాంతాలు.
- పాక్ భద్రతా వ్యవస్థ వైఫల్యంపై 'అమెరికన్ థింకర్' విశ్లేషణ.

**వాషింగ్టన్**

ప్రపంచ దేశాల్లో ఉగ్రవాద దాడులు , ఉగ్రవాద దాడుల కారణంగా సంభవిస్తున్న మరణాలు గణనీయంగా తగ్గుముఖం పడుతున్నప్పటికీ.. పాకిస్థాన్ లో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉన్నది. 'గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ 2026' లో పాకిస్థాన్ అగ్రస్థానంలో నిలిచింది. గడిచిన ఏడాది అక్కడ ఉగ్రవాద సంబంధ ఘటనల్లో ఏకంగా 1,139 మంది ప్రాణాలు కోల్పోయినట్లు శనివారం విడుదలైన ఒక నివేదిక స్పష్టంచేసింది. మొరాకోకు చెందిన జర్నలిస్ట్, పరిశోధకురాలు ఫాతిమా ఎల్ హషిమి 'అమెరికన్ థింకర్' అనే ఆన్‌లైన్ మ్యాగజైన్‌లో ఈ విషయంపై విశ్లేషించారు.పాకిస్థాన్‌లో హింస ఒక సాధారణ విషయంగా మారిపోయిందని, ఇది దేశ భద్రతావ్యవస్థ తీవ్రంగా క్షీణిస్తోందనడానికి -మిగతా 2 లో

## సౌదీకి పాక్ బలగాలు..

- 13 వేల మంది జవాన్లు, 10-18 జెట్ల తరలింపు



2

## 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర..

- ఏప్రిల్ 15 నుంచి రిజిస్ట్రేషన్


2

## మధ్యవర్తిత్వానికి సిద్ధం : పుతిన్


2



## ఆశా భోంస్లే కన్నుమూత

- నేడు ముంబయిలో అంత్యక్రియలు
- ప్రధాని, రాష్ట్రపతి సహా పలువురి సంతాపం

**ముంబయి**

భారతీయ సంగీత చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించిన ప్రముఖ నేపథ్య గాయని ఆశా భోంస్లే ముంబయిలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో ఆదివారం కన్నుమూశారు. ఆమె వయసు 92 ఏళ్లు. నీరసం, తీవ్రమైన అలసట, ఛాతీ ఇన్ఫెక్షన్ కారణంగా శనివారం సాయంత్రం ఆమె ఆసుపత్రిలో చేరారు. గుండెపోటు రావడంతో మల్టీ ఆర్గాన్స్ పనిచేయక పోవడం తో ఆమె మరణించినట్లు ఆసుపత్రి అధికారులు ఆదివారం తెలిపారు. ఆమె కుమారుడు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఆమెకు నివాళులర్పించాలనుకునేవారు సోమవారం ఉదయం 11 గంటలకు నివాసానికి రావచ్చునని తెలిపారు. -మిగతా 2 లో



## సరిహద్దుల్లో డ్రాగన్ మరో కుట్ర?

- పీవోకే సమీపంలో చైనా కొత్త కౌంటీ!
- 'సెన్‌లింగ్' పేరుతో వ్యూహాత్మక నిర్మాణం.
- అప్రమత్తమైన భారత్

**బీజింగ్**

పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే), అఫ్ఘానిస్థాన్ సరిహద్దు సమీపంలో చైనా కొత్త కౌంటీని ఏర్పాటు చేస్తున్నది. ఇరుకైన వఖన్ కారిడార్‌లో వీగర్ వేర్పాటువాద మిలిటెంట్ల చొరబాట్లను అడ్డుకొనేందుకు గ్జియాంగ్ ప్రావిన్స్‌లో చైనా ప్రభుత్వం ఈ కౌంటీని ఏర్పాటు చేయనున్నట్టు పీటీఐ రిపోర్ట్ చేసింది. సెన్‌లింగ్‌గా పిలువనున్న ఈ కౌంటీ కారాకోరం పర్వత శ్రేణికి దగ్గరగా వ్యూహాత్మక ప్రాముఖ్యత కలిగి ఉంటుంది.ముస్లింల ప్రాబల్యం కలిగిన వీగర్ ప్రాంతంలో ఏడాది కాలంలో చైనా ఏర్పాటు చేయనున్న మూడో కౌంటీ ఇది. క్షేత్ర స్థాయిలో బలమైన ప్రభుత్వ వ్యవస్థను నిర్మించి సమర్థమైన పరిపాలన అందించి, ఆ ప్రాంతంపై నియంత్రణ కలిగి ఉండేందుకు చైనా ఈ కొత్త కౌంటీని ఏర్పాటు చేస్తున్నదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గతంలో ఈ ప్రాంతంలో చైనా ఏర్పాటు చేసిన హీన్, హెకంగ్ కౌంటీలపై భారత్ తన నిరసన వ్యక్తం చేసింది.

# బీఆర్‌ఎస్ మళ్లీ టీఆర్‌ఎస్

## పేరు మార్పుపై పరిశీలన చేస్తున్నాం : కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

- 2027లో ప్రజా సమస్యలపై పాదయాత్ర
- పార్టీకి, ప్రజల మధ్య గ్యాప్ వల్లే గత ఎన్నికల్లో ఓడాం
- ఆ నలుగురు సీఎంలు బాగా పాలించారు

**నస్పూర్**

బీఆర్‌ఎస్ పార్టీని టీఆర్‌ఎస్ పార్టీగా పేరు మార్పు చేసే అంశాన్ని పరిశీలన చేస్తున్నామని బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా నస్పూర్‌లోని బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో కార్యకర్తల సమావేశం ముగిసిన తరువాత కొంతమంది మీడియా సభ్యులతో కేటీఆర్ చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా పలు కీలకవ్యాఖ్యలు చేశారు. పార్టీ పేరు మార్పు గురించి ఆలోచన తమ పరిశీలనలో ఉందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. పార్టీ పేరు మార్చాక కొంత నష్టపోయిన మాట వాస్తవం అన్నారు. మళ్లీ పాత పార్టీ పేరు గురించి చర్చ జరుగుతోందన్నారు. -మిగతా 2 లో



# చర్చలు విఫలం.

మొదటి తరువాయి



కారణం మీరంటే మీరేనంటూ ఇరుపక్షాలు పరస్పరం నిందించుకున్నాయి. యుద్ధం ముగింపునకు తుది, అద్భుత ఆఫర్‌ను అమెరికా అందించినప్పటికీ, ఇరాన్ అంగీకరించలేదని అమెరికా బృందానికి నేతృత్వం వహించిన ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు. అమెరికా వల్లే చర్చలు విఫలమయ్యాయని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ బకర్ ఘాలిబఫ్ విమర్శించారు. మా విశ్వాసాన్ని పొందడంలో అమెరికా విఫలమైందని పేర్కొన్నారు. అమెరికా అసంబద్ధ, చట్టవిరుద్ధ డిమాండ్‌లు చేసిందని ఇరాన్ విదేశాంగ శాఖ ఆరోపించింది. చర్చలు విఫలం కావడంతో హెర్ముజ్ తెరుచుకోవడంపై సందిగ్ధత ఏర్పడింది. ఇరాన్‌పై మళ్లీ అమెరికా దాడులకు దిగుతుందా అన్నదానిపైనా స్పష్టత లేదు.

ఇరాన్‌కే బ్యాడ్ న్యూస్..

చర్చల అనంతరం ఇస్లామాబాద్ నుంచి అమెరికాకు బయలుదేరే ముందు వాన్స్ మీడియాతో మాట్లాడుతూ.. 'ఇరానియన్లతో 21 గంటలపాటు విస్తృత చర్చలు జరిపాం. అది గుడ్‌న్యూస్. బ్యాడ్ న్యూస్ ఏంటంటే, మేం ఒప్పందానికి రాలేకపోయాం. ఇది అమెరికా కంటే ఇరాన్‌కే ఎక్కువ బ్యాడ్ న్యూస్' అని పేర్కొన్నారు. ఇరాన్‌కు బెస్ట్ డీల్‌ను ఆఫర్ చేశామని, కానీ ఇరాన్ అంగీకరించలేదని చెప్పారు. 'ఎలాంటి ఒప్పందం కుదుర్చుకోకుండానే మేం అమెరికాకు తిరిగి వెళ్లిపోతున్నాం. మా రెడ్‌లైన్స్ ఏంటో వారికి స్పష్టంగా చెప్పాం' అని వాన్స్ పేర్కొన్నారు. అణ్వాయుధం తయారు చేయకూడదు అన్న షరతుతో పాటు తమ ఇతర డిమాండ్లకు ఇరాన్ అంగీకారం తెలుపలేదని చెప్పారు. భవిష్యత్తులో ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోవడానికి కానీ, తయారు చేయడానికి కానీ ప్రయత్నించకుండా ఉంటామనే స్పష్టమైన హామీని అమెరికా కోరుకుంటున్నదని పేర్కొన్నారు. 'అమెరికా అధ్యక్షుడి ప్రథమ లక్ష్యం అదే. ఈ చర్చల ద్వారా దాన్ని సాధించేందుకు ప్రయత్నించాం' అని వాన్స్ తెలిపారు. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా, ఇరాన్ మధ్య ఉన్నతస్థాయి ప్రత్యక్ష చర్చలు జరగడం ఇదే మొదటిసారి. అమెరికా ప్రతినిధి బృందంలో ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ట్రంప్ అల్లుడు జేరేడ్ కుష్నర్ ఉన్నారు. ఇరాన్ ప్రతినిధి బృందంలో పార్లమెంటరీ స్పీకర్ మహమ్మద్ బకర్ ఘాలిబఫ్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఉన్నారు.

## హెర్ముజ్‌ను దిగ్బంధిస్తాం..

మొదటి తరువాయి

నియంత్రించేందుకు ఇరాన్ యత్నిస్తున్నదని ఆరోపించారు. ఇది దోపిడీ అని, దీనిని అమెరికా అనుమతించబోదని స్పష్టం చేశారు. ఇరాన్‌కు టోల్ చెల్లించే నౌకలను అమెరికా దళాలు అడ్డుకుంటాయని, ఈ చట్ట విరుద్ధ టోల్ చెల్లించే ఏ నౌక కూడా క్షేమంగా హెర్ముజ్‌ను దాటబోదని హెచ్చరించారు.అమెరికా దళాలపైనా, వాణిజ్య నౌకలపైనా ఇరాన్ దాడులకు దిగితే తీవ్ర ప్రతిచర్యలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. తమపై కానీ, శాంతియుత నౌకలపై కానీ దాడులు చేసే ఇరానియన్లను పేల్చేస్తామని హెచ్చరించారు. ఇరాన్‌తో చర్చల్లో చాలా అంశాల్లో ఒప్పందం కుదిరిందని, అయితే కీలకమైన ఇరాన్ అణు కార్యక్రమంపైనే ఏకాభిప్రాయం కుదరలేదని ట్రంప్ చెప్పారు. అణు కార్యక్రమాన్ని విడిచిపెట్టేందుకు ఇరాన్ సిద్ధంగా లేదన్నారు. అయితే ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధం సాధించలేదని పునరుద్ఘాటించారు. ప్రపంచంలో 20 శాతం చమురు సరఫరా హెర్ముజ్ జలసంధి గుండానే సాగుతుంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు చేసినప్పటి నుంచి హెర్ముజ్‌ను ఇరాన్ మూసివేసింది. హెర్ముజ్‌ను దిగ్బంధిస్తామన్న ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్ (ఐఆర్‌జీసీ) తీవ్రంగా స్పందించింది. జలసంధి తమ ఆధీనంలోనే ఉన్నదని పేర్కొన్నది. శత్రువులు ఎలాంటి దుస్సాహసానికి తెగబడినా జలసంధిలోని ప్రమాదకర సుడిగుండాల్లో చిక్కుకు పోవడం ఖాయమని హెచ్చరించింది.

'గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్-2026' లో

## పాకిస్థాన్‌దే అగ్రస్థానం..

మొదటి తరువాయి

నిదర్శనమని ఫాతిమా పేర్కొన్నారు. పాకిస్థాన్‌లో ఉగ్రవాదం పెరగడం ఇది వరుసగా ఆరో ఏడాది అని ఆమె గుర్తుచేశారు. దశాబ్ద కాలంలో ఎన్నడూ లేనంతగా మరణాల సంఖ్య పెరిగిందని తెలిపారు. 2025లో జరిగిన ఉగ్రదాడుల్లో 74 శాతానికిపైగా, మరణాల్లో 67 శాతం ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ ప్రావిన్సులలోనే నమోదయ్యాయని ఫాతిమా వివరించారు. ఈ ప్రాంతాల్లో పాలన, అభివృద్ధి లేకపోవడంవల్లే అంతర్గత సంఘర్షణలకు కేంద్రంగా మారాయని ఆమె అభిప్రాయపడ్డారు. పాకిస్థాన్ ఉగ్రవాద నిరోధక వ్యూహం కేవలం సైనిక చర్యలకే పరిమితమైందని, పాలనాపరమైన సంస్కరణలు, తీవ్రవాదాన్ని నిరోధించే ఇతర చర్యలు బలహీనంగా ఉన్నాయని ఫాతిమా విమర్శించారు. కేవలం సైనిక బలంతో కాకుండా రాజకీయ స్పష్టత, సమర్థవంతమైన పాలన, పొరుగు దేశాలతో సత్సంబంధాలు వంటి చర్యలు చేపడితేనే పాకిస్థాన్‌లో శాంతి నెలకొంటుందని ఆమె స్పష్టంచేశారు.

కాళేశ్వరం పనులపై

## స్టీరింగ్ కమిటీ

మొదటి తరువాయి

పూర్తి చేసి, సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూ సీ) ఆమోదం కోసం పంపాలని సూచించారు. కేంద్ర జల సంఘంతో సమన్వయం చేసి అవసరమైన అనుమతులు పొందాలన్నారు. ఎల్‌అండ్‌టీ సహా నిర్మాణ సంస్థలు తమ క్యాంపులు, మెస్ సదుపాయాలు, లాజిస్టిక్స్‌ను తక్షణమే పునరుద్ధరించాలని ఆదేశించారు. ఇంజినీర్లు, టెక్నీషియన్లు, రిగ్ ఆపరేటర్లకు వసతి, ఆహార సమస్యలు రాకుండా చూడాలన్నారు. ఈ సమీక్షలో నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి ఇ.శ్రీధర్, నీటిపారుదల శాఖ సలహాదారులు ఆదిత్యదాస్ నాథ్, జాయింట్ సెక్రటరీ కే.శ్రీనివాస్, ఈఎన్‌సీలు రమేష్ బాబు, శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో బాలికలదే హవా

మొదటి తరువాయి

మేనేజ్‌మెంట్ల వారీగా చూస్తే టీజీఎస్‌ఆర్టీసీ 89.29, సోషల్ వెల్ఫేర్ 86.79, సెంట్రల్ గవర్నమెంట్ 86, టీఎస్ గవర్నమెంట్ స్పోర్ట్స్ 84.85, తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు 84.46, ట్రైబల్ వెల్ఫేర్ 84.20, బీసీ వెల్ఫేర్ 83.48, కేజీబీవీ 81.39, ప్రయివేట్ అన్ ఎయిడెడ్ కళాశాలలు 71.57, మోడల్ స్కూల్స్ 66.15, ఇన్సెంటివ్ 65.70, గవర్నమెంట్ 59.86, ప్రయివేట్ ఎయిడెడ్ 55.78, కో ఆపరేటివ్ కళాశాలలు 52.43 శాతాలతో ఉత్తీర్ణత సాధించాయి. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలోనూ దాదాపు ఇదే రకమైన ఫలితాలు ఆయా యాజమాన్యాల పరిధిలోని విద్యార్థులు సాధించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఇంటర్ బోర్డ్ కార్యాలయంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణాతో కలిసి ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ఫలితాలను విడుదల చేశారు. కార్యక్రమంలో కళాశాల విద్యా కమిషనర్ శ్రీదేవసేన, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జయప్రద బాయి, సీజీజీ డైరెక్టర్ జనరల్ రవి గుప్తా పాల్గొన్నారు.



బాలికలదే పైచేయి

ఇంటర్మీడియట్ ఫలితాల్లో జనరల్ విద్యార్థులు 71.12 శాతం, వొకేషనల్‌లో 65.65 శాతం మొత్తం 70.60 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో 66.20 శాతం, ద్వితీయ సంవత్సరంలో 75.34 శాతం ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరంలో బాలికలు 74.40 శాతం, బాలురు 57.69 శాతం, ద్వితీయ సంవత్సరంలో బాలురు 68.08 శాతం ఉత్తీర్ణత సాధిస్తే బాలికలు 82.07 శాతంతో పైచేయి సాధించారు. గతేడాది రెగ్యులర్ విద్యార్థుల్లో మొదటి సంవత్సరం 66.91 శాతం ఉత్తీర్ణత ఉండగా, ఈ ఏడాది 66.94 శాతానికి పెరిగింది. అదే విధంగా ద్వితీయ సంవత్సరంలోనూ 71.43 శాతం నుంచి 75.61 శాతానికి చేరింది. వొకేషనల్ ఉత్తీర్ణతా శాతం మొదటి సంవత్సరంలో 57.69 శాతం నుంచి 59.30 శాతానికి, రెండో సంవత్సరంలో 67.45 శాతం నుంచి 71.15 శాతానికి పెరిగింది.

జిల్లాల వారీగా చూస్తే మొదటి సంవత్సరంలో మేడ్చల్ మల్కాజిగిరి 77.02, రంగారెడ్డి 75.69, జయశంకర్ భూపాలపల్లి 72.19 శాతంతో మొదటి మూడు స్థానాల్లో నిలవగా, రాజన్న సిరిసిల్ల 51.38, కామారెడ్డి 49.88, మహబూబాబాద్ 48.1 శాతంతో చివరి మూడు స్థానల్లో నిలిచాయి. ద్వితీయ సంవత్సరంలో జయశంకర్ భూపాలపల్లి 81.95, ములుగు 81.68, కొమరం భీమ్ (ఆసిఫాబాద్) 80.57 శాతంతో మొదటి మూడు స్థానాల్లో ఉండగా, కామారెడ్డి 59.56, వరంగల్ 58.76, రాజన్న సిరిసిల్ల 55.68 శాతంతో పూర్తిగా వెనుకబడ్డాయి. గ్రూప్‌ల వారీగా ఫలితాలను విశ్లేషిస్తే మొదటి సంవత్సరం ఎంపీసీలో 75.51, ద్వితీయ సంవత్సరంలో 78.01 శాతం ఉత్తీర్ణతతో విద్యార్థులు మొదటిస్థానంలో నిలిచారు. హెచ్‌ఈసీ మొదటి సంవత్సరంలో కేవలం 34.34 శాతం, ద్వితీయ సంవత్సరంలో 49.25 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొత్తం 9,70,075 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొదటి సంవత్సరంలో 4,89,123 మంది పరీక్ష రాయగా 3,23,807 మంది, రెండో సంవత్సరంలో 5,07,948 మందికి 3,58, 490 మంది ఉత్తీర్ణులయ్యారు.

20 వరకు రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ గడువు మే 13 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

ఇంటర్ పరీక్షల రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం సోమవారం (ఏప్రిల్ 13వ తేదీ) నుంచి ఈ నెల 20 వరకు దరఖాస్తు, ఫీజు చెల్లించుకునే వెసులుబాటు కల్పించారు. మే 13 నుంచి ప్రారంభం కానున్న అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను రెండు సెషన్లలో నిర్వహించనున్నారు. మే 22న అడ్వాన్స్‌డ్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమవుతాయి. రెగ్యులర్ విద్యార్థులతో కలిసి తదుపరి విద్యను కొనసాగించేందుకు వీలుగా నెల రోజుల్లోనే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వంచనున్నారు. ఇంటర్ ఫలితాలను ఈ సారి వాట్సాప్ ద్వారా చూసుకునే వెసులుబాటు కల్పించారు.

# బీఆర్ఎస్ మళ్లీ టీఆర్ఎస్

మొదటి తరువాయి

ఇటీవల కవిత తాను పెట్టబోయే పార్టీకి టీఆర్ఎస్ పేరు పెడతామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సమయంలో కేటీఆర్ పార్టీ పేరు మార్పు గురించి మీడియాతో చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఇంకా అనేక విషయాలను కేటీఆర్ వివరించారు. గతంలో తాము చేసిన చిన్నచిన్న తప్పుల వల్ల పార్టీకి, ప్రజలకు, నాయకులకు మధ్య దూరం పెరిగిందని కేటీఆర్ అన్నారు. జరిగిన తప్పులపై అధ్యయనం చేశామని, లోపాలను సరిదిద్దుకుంటామని తెలిపారు. ఈ సారి ఎన్నికల్లో గెలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని, కేసీఆర్ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. డీలిమిటేషన్‌తో తెలంగాణలో 179 అసెంబ్లీ సీట్లు, 28 పార్లమెంటు స్థానాలు పెరుగుతాయని, అందరికీ టికెట్లు లభిస్తాయని అన్నారు. పొత్తులకు తమకు కలిసిరాదని, కుదరదని అన్నారు. బీజేపీతో పొత్తు ప్రసక్తే లేదన్నారు. తాను ఏ నియోజకవర్గం నుంచైనా పోటీకి సిద్ధమని, ఇక్కడ పోటీ చేయాలని ఏమీ లేదన్నారు. ప్రజా సమస్యలపై 2027లో ప్రజా సమస్యలపై పాదయాత్ర చేయబోతున్నట్లు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నలుగురు సీఎంలు చరిత్రలో నిలిచిపోయేలా పాలన చేశారని, వారిలో ఎన్టీఆర్, వైఎస్సార్, చంద్రబాబు, కేసీఆర్ అని చెప్పారు.

కవిత విషయంలో చెప్పేదేమీ లేదు

కవిత విషయంలో చెప్పేదేమీ లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. పిల్లలు తండ్రిని సంతోషపెట్టకపోయినా పర్వాలేదు కానీ ఏడిపించొద్దు అని అన్నారు. రాజకీయం ఉంటుంది.. పోతుంది.. కానీ, ఇతరులను బాధపెట్టే తీరు మంచిది కాదు అని సూచించారు. రాజకీయ పార్టీ ఎవరైనా పెట్టుకోవచ్చని, దానికి ప్రజల ఆదరణ ముఖ్యమని తెలిపారు.

**దోచుకొని దాచుకోవడమే కాంగ్రెస్ ఏకైక లక్ష్యం : కేటీఆర్**

రాష్ట్రాన్ని దోచుకొని దాచుకోవడమే కాంగ్రెస్ ఏకైక లక్ష్యంగా పనిచేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలో పర్యటనలో భాగంగా నస్పూర్‌లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటోందని ఆరోపించారు. వందరోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని గద్దెనెక్కిన ముఖ్యమంత్రి 30 నెలలైనా ఆ గ్యారంటీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని విమర్శించారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా క్యాతన్‌పల్లిలో కాంగ్రెస్ మంత్రి నీచ కృష్ణ రాజకీయాలు చేశారని, కౌన్సిలర్లను భయభ్రాంతులకు గురిచేసి డబ్బు ఎరగా చూపారన్నారు. అయినా నికార్సైన కార్యకర్తలు ప్రలోభాలకు లొంగకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక జరిగేలా చూడడం అభినందనీయమన్నారు.

## సౌదీకి పాక్ బలగాలు..

### 13 వేల మంది జవాన్లు, 10-18 జెట్ల తరలింపు

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 12:**



పశ్చిమాసియా యుద్ధం వేళ గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు చేస్తున్న నేపథ్యంలో సౌదీ అరేబియాకు పాకిస్థాన్ నుంచి భారీ సైనిక, రక్షణ మద్దతు లభించింది. భారీ ఎత్తున సైనిక బలగాలను, యుద్ధ విమానాలను సౌదీ అరేబియాకు పంపినట్టు పలు నివేదికలు పేర్కొన్నాయి. పాక్‌కు చెందిన 13,000 మంది సైనికులను, 10 నుంచి 18 యుద్ధ విమానాలను సౌదీ అరేబియాలో మోహరించినట్టు తెలిసింది.వీటిని సౌదీ అరేబియా తూర్పు సెక్టార్‌లోని కింగ్ అబ్దుల్ అజీజ్ ఎయిర్‌బేస్ వద్ద మోహరించినట్టు సమాచారం. ఇరు దేశాల మధ్య గత ఏడాది కుదిరిన వ్యూహాత్మక రక్షణ ఒప్పందంలో భాగంగా ఈ సైనిక మోహరింపు చేపట్టినట్టు పాకిస్థాన్ ప్రభుత్వ అధికారి ఒకరు స్పష్టం చేశారు. ఈ ఒప్పందం ప్రకారం, ఒక దేశంపై జరిగే ఎలాంటి దాడినైనా మరో దేశంపై జరిగిన దాడిగానే పరిగణిస్తారు.

## ఆశా భోంస్లే కన్నుమూత

మొదటి తరువాయి

సాయంత్రం 4 గంటలకు శివాజీ పార్కులో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సంగీత సామ్రాజ్ఞి

సంగీత సామ్రాజ్ఞిగా ప్రశంసలందుకున్న ఆశా అందుకున్న గౌరవాల్లో 1981లో 'ఉమ్రావ్ జాన్', 1987లో 'ఇజాజత్' చిత్రాలకు ఉత్తమ మహిళా నేపథ్య గాయనిగా రెండు జాతీయ పురస్కారాలు, 2000లో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు, 2008లో పద్మవిభూషణ్, జీవిత సాఫల్య పురస్కారంతో సహా తొమ్మిది ఫిల్మ్‌ఫేర్ అవార్డులు, రెండు గ్రామీ నామినేషన్‌లు ఉన్నాయి. దిగ్గజ గాయని లతా మంగేష్కర్ చెల్లెలు ఆశా భోంస్లే. మహారాష్ట్రలోని సాంగ్లీలో 1933, సెప్టెంబర్ 8న జన్మించిన ఆమె, ప్రఖ్యాత సంగీత విద్వాంసుడు పండిట్ దీనానాథ్ మంగేష్కర్ కుమార్తె. తండ్రి మరణించినప్పుడు, ఆమెకు తొమ్మిదేళ్లు. కుటుంబాన్ని పోషించడానికి ఆమె తన సోదరితో పాటు సినిమాల్లో పాడటం, నటించడం ప్రారంభించారు. లతా మంగేష్కర్ పిఎ గణపతిరావ్ భోంస్లేను ఆమె 16 ఏళ్ల వయసులో ప్రేమవివాహం చేసుకున్నారు. అత్తింటి వేధింపులతో ఆమె నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి సైతం ప్రయత్నించారు. 1960లో ఆమె భర్త నుంచి విడిపోయారు. 1980లో మ్యూజిక్ డైరెక్టర్ ఆర్‌డి బర్మన్‌ను ద్వితీయ వివాహం చేసుకున్నారు. 1994లో ఆయన చనిపోవడంతో తన పిల్లలు, మనవడు, మనవరాలితో గడుపుతున్నారు.

## జూలై 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర..

### ఏప్రిల్ 15 నుంచి రిజిస్ట్రేషన్


శ్రీనగర్



అమర్‌నాథ్ యాత్ర జూలై 3న ప్రారంభమై ఆగస్టు 28 వరకు కొనసాగనుంది. 57 రోజుల పాటు జరిగే ఈ యాత్ర మొదటి బ్యాచ్ జూలై 1న ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది. యాత్ర కోసం ఈ నెల 15 నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. జమ్ము కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ ఎల్‌జీ సిన్హా ఆదివారం రాజ్‌భవన్‌లో ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం 13 నుంచి 70 ఏండ్లలోపు వయసు గల వారిని యాత్రకు అనుమతిస్తారు. సంప్రదాయ నున్వాన్-పహల్గాం, బలతల్-గండేర్‌బల్ మార్గాల్లో యాత్ర సాగుతుంది. దేశ వ్యాప్తంగా నిర్దేశిత 556 బ్యాంక్ శాఖల్లో లేదా శ్రీ అమర్‌నాథ్‌జీ ష్రైన్ బోర్డ్ వెబ్‌సైట్‌లో యాత్రికులు తమ పేరు నమోదు చేసుకోవచ్చు. యాత్రికులకు ఈసారి ఆర్‌ఎఫ్‌ఐడీ కార్డులను అందించి వారి భద్రతను ట్రాక్ చేయనున్నారు. వారి ప్రమాద బీమాను రూ.10 లక్షలకు పెంచారు.

## మధ్యవర్తిత్వానికి సిద్ధం : పుతిన్

మాస్కో :



ఇస్లామాబాద్ వేదికగా అమెరికా-ఇరాన్ చర్చలు విఫలం కావటంతో.. పశ్చిమాసియా సంక్షోభంపై మళ్లీ ఆందోళన నెలకొన్నది. ఈ తరుణంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ నుంచి అనూహ్యమైన ప్రతిపాదన వెలువడింది. అమెరికాతో చర్చల కోసం తాను మధ్యవర్తిత్వం వహిస్తానంటూ పుతిన్ ముందుకొచ్చారు. ఈ విషయాన్ని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్‌తో చెప్పినట్టు రష్యా అధ్యక్ష కార్యాలయం 'క్రెమ్లిన్' ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.ఇస్లామాబాద్‌లో అమెరికా-ఇరాన్ మధ్య ముఖాముఖి చర్చలు ఎలాంటి ఒప్పందం కుదుర్చుకోకుండానే ముగిశాయి. దీంతో రెండు వారాల సీజ్‌ఫైర్‌పై అనుమానాలు నెలకొన్నాయి. ఇరాన్ అణు కార్యక్రమంపై నెలకొన్న వివాదాన్ని రాజకీయ, దౌత్యమార్గంలో పరిష్కరించాలని పుతిన్ ఇంతకుముందు కూడా వాదించారు.

# మేడ్చల్ గడ్డపై నూతన రాజకీయ శకం

- పోరు గర్జన బైక్ ర్యాలీ
-ఈ నెల 25 పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి
- రంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షులు కప్పాటి



**హైదరాబాద్, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరులో ఆదివారం నాడు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 'పోరు గర్జన' బైక్ ర్యాలీ ఘనంగా జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహం రేగుతున్న ఈ ర్యాలీకి కార్యకర్తలు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు.జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అర్చన సేనాధిపతి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ముస్తఫా తదితరులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణ సాధనలో కవిత పాత్ర చిరస్మరణీయం. ఇప్పుడు సామాజిక సమానత్వం, సర్వోదయ తెలంగాణ కోసం ఆమె నూతన పార్టీని స్థాపించబోతున్నారు. 'ప్రశ్నించు -- పోరాడు -- పరిష్కరించు' అనే నినాదంతో ముందుకు సాగుతున్న ఈ ఉద్యమానికి ప్రజలు అండగా నిలవాలి" అని పిలుపునిచ్చారు.ఏప్రిల్ 25న మేడ్చల్‌లో జరగబోయే పార్టీ ఆవిర్భావ సభకు మహిళలు, రైతులు, విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## యాదవ రాజకీయ సదస్సు విజయవంతం చేయాలని కుమార్ యాదవ్ పిలుపు



**హైదరాబాద్, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ యాదవ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 13న బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన భవన్‌లో యాదవ రాజకీయ సదస్సు జరగనుంది.జేఏసీ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్, వైస్ చైర్మన్ డాక్టర్ చిలుకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగే ఈ మహాసదస్సుకు రాష్ట్రవ్యాప్తంగా యాదవ నాయకులు, సంఘాల ప్రతినిధులు, మేధావులు హాజరుకానున్నారు.కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు జాజాల కుమార్ యాదవ్ యాదవ బంధువులందరినీ ఈ మహాసదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వీధి నాటకాలను ప్రోత్సహించాలి

**ఆమనగల్లు, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వీధి నాటకాల కళాకారులను ప్రోత్సహించాలని ప్రముఖ సంఘ సేవకులు, ఆమనగల్లు మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము అన్నారు. కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామంలో జరుగుతున్న ఎల్లమ్మ వీధి నాటకానికి శనివారం రాత్రి ఆయన హాజరై వీక్షించారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ.. అంతరించిపోతున్న వీధి నాటకాలను కాపాడుకోవాల్సి బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వీధి నాటకాలను వీక్షిస్తూ వాటిలో ఉన్న సారంశాలను తెలుసుకోవాలన్నారు. అనంతరం కళాకారులకు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కళాకారులు వీర్లపల్లి లక్ష్మయ్య, వీర్లపల్లి శేఖర్, ఎర్రవలి మహేష్, పుట్టల జంగయ్య, గొల్లపల్లి వెంకటేష్, వీర్లపల్లి రోశయ్య మహేష్ నాయకులు శ్రీను నాయక్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## వితాయిపల్లి అభివృద్ధికి సహకరించండి



**ఆమనగల్లు, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు వితాయిపల్లి అభివృద్ధికి సహకరించాలని అ వార్డు కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఆదివారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వార్డులోని సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు కౌన్సిలర్ తెలిపారు. కార్యక్రమంలో రవి, ప్రశాంత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పోచమ్మ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామంలో నిర్మించిన కొత్త పోచమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పాల్గొన్నారు.కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాశ్, మున్సిపల్ అధ్యక్షుడు బావండ్ల మధు, గోపాల్ నాయక్, జోతయ్య, దారమోని గణేష్, మున్నా నాయక్, దాచేపల్లి శ్రీనివాసులు, గంధం కిరణ్ ప్రసాద్, శేఖర్ గౌడ్, అనిల్, కంటం రవి, పూరి రమేష్, బుచ్చిబాబు, వంశీ, కృష్ణ, పవన్, దేవయ్య, మాణిక్యం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో మెరిసిన మహేశ్వరం మోడల్ కళాశాల విద్యార్థులు



**మహేశ్వరం, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మోడల్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరంలో కె. నిర్జల 977 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచారు. ఎంపీసీ గ్రూపులో నిర్జల (977), సుజాత (973), బైపీసీ గ్రూపులో జగన్ (969), ప్రణవి (959), ఎంఈసి గ్రూపులో భవ్య శ్రీ (923), సిఈసి గ్రూపులో ప్రియాంక (918) ప్రతిభ కనబరిచారు.మొత్తం పది మంది విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించడం విశేషం. మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో హెప్సిబా (463/470), సింధు (455/470), సిఈసి గ్రూపులో భవ్య (379/500) మెరిసారు.మొత్తం ఉత్తీర్ణత శాతం మొదటి సంవత్సరంలో 54, ద్వితీయ సంవత్సరంలో 58గా నమోదైంది. విద్యార్థుల విజయంపై ప్రిన్సిపాల్ ఈ. గోపి మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# శ్రీరాం కాలనీలో అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్

ఒకరు అరెస్ట్



**తుక్కుగూడ, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పహాడీషరీఫ్ పోలీసులు శ్రీరాం కాలనీలో అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న వ్యక్తిని పట్టుకున్నారు. సబ్ ఇన్‌స్పెక్టర్ బి. దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జల్పల్లి గ్రామంలోని గ్యాస్ షాప్‌పై దాడి చేసి, గృహ వినియోగ సిలిండర్ల నుండి చిన్న సిలిండర్లకు గ్యాస్ నింపుతున్న దత్త బాబురావ్ మానే (28)ను అరెస్ట్ చేశారు.నిందితుడు గత రెండు నెలలుగా అక్రమంగా గ్యాస్ నింపి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. పోలీసులు రెండు గృహ వినియోగ సిలిండర్లు, చిన్న సిలిండర్లు, గ్యాస్ పైప్ స్వాధీనం చేసుకున్నారు.క్రైమ్ నం.192/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రజలు ఇలాంటి ప్రమాదకర కార్యకలాపాల్లో పాల్గొనవద్దని పోలీసులు హెచ్చరించారు.

## వసంతోత్సవాలకు అంకురార్పణ

**ఆళ్లగడ్డ ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రముఖ శ్రీ వైష్ణవ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో
శ్రీ అహోబిల మఠం పరంపరాధీన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం, అహోబిలం వసంతోత్సవాలు దిగువ అహోబిలం లో ఆదివారం అంకురార్పణం వైభవముగా జరిగింది ఈ ఉత్సవాలలో ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలన్, చీఫ్ అడ్మినిస్ట్రేటర్ పార్థసారథి గారు , మనియార్ సౌమ్యనారాయణన్ అర్చకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని పాదయాత్ర



**నాంపల్లి, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ ఓ అభిమాని పాదయాత్ర చేపట్టారు. నాంపల్లి మండల కేంద్రంలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన లింగస్వామి తన సొంత గ్రామం నుంచి చెరువుగట్టు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయం వరకు ఈ పాదయాత్ర కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా మర్రిగూడ మండలంలోని కమ్మగూడెం గ్రామానికి చేరుకున్న లింగస్వామిని స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతించి సన్మానించారు. గ్రామ సర్పంచ్ నిర్మల, ఉపసర్పంచ్ శ్రీకాంత్, జోజప్ప, విజయరాజు, ఆనంద్, అజయ్, సాగర్, జ్యోతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.పాదయాత్రలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజల కోసం చేసిన కృషి, పోరాటం దృష్ట్యా ఆయనకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## అద్భుత ప్రతిభ కనబరిచిన కస్తూరిబా విద్యార్థులు




**మర్రిగూడ, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థినులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాల పేరును నిలబెట్టారు.ప్రథమ సంవత్సరంలో వైష్ణవి (417), దివ్య రాణి (396) అత్యుత్తమ మార్కులు సాధించి రాణించగా, ద్వితీయ సంవత్సరంలో శ్రావణి (900), శృతి (875) అద్భుత ఫలితాలను నమోదు చేశారు. మొదటి ఏడాదిలో 22 మందిలో 19 మంది, రెండో ఏడాదిలో 25 మందిలో 23 మంది ఉత్తీర్ణత సాధించడం పాఠశాల ప్రతిష్టను మరింత పెంచింది.

## ఆరోగ్యశాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన అనంతరాజు గౌడ్



**మర్రిగూడ, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మర్రిగూడ మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అనంతరాజు గౌడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల కేంద్రం నుండి కుదబక్ష్‌పల్లి గ్రామానికి తరలించినందుకు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ, రెండు ఆరోగ్య కేంద్రాలు ఒకేచోట ఉండడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలిగాయని, అందుకే పీహెచ్సీని మరో గ్రామానికి తరలించాలని గతంలో వినతి చేసినట్లు గుర్తు చేశారు. మంత్రి, అధికారులు స్పందించి కుదబక్ష్‌పల్లిలో పీహెచ్సీ ఏర్పాటు చేయడం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు దోహదం చేస్తుందని అన్నారు. వైద్యులు స్థానికంగా ఉండి ప్రజలకు సేవలు అందించాలని కోరారు.

## ప్రభుత్వ విప్‌ను ఘనంగా సన్మానించిన మున్సిపల్ పాలకవర్గం



**ఎలిగేడు (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధి కోసం ఊరచెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేయడానికి రూ. 8.77 కోట్లు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును ఎలిగేడు మండల శివపల్లిలో ఆయన నివాసంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ఆధ్వర్యంలో పాలకవర్గం ఘనంగా సన్మానించింది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల రామల్లు, ఊట్ల వరప్రసాద్, సిద్ధ తిరుపతి, టీకే ప్రభాకర్, చింతల రాజు, గాజుల రవీందర్, అబ్బయ్యగౌడ్తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

-ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అభినందనీయం సర్పంచి పసునూరి యుగేందర్ రెడ్డి.





**దేవరకొండ ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్ ).** ఆపదలో ఉన్నవారికి కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించి చేయూతనివ్వడం అభినందనీయమని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. దేవరకొండ పట్టణం ఆరో వార్డుకు చెందిన దువ్వ ప్రవీణ్ కుమార్ నాలుగు సంవత్సరాల కుమార్తె ఇటీవల అనారోగ్యానికి గురైంది. దీంతో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులను ఆర్థిక సహాయాన్ని కోరారు. ఆదివారం భావన వైద్య ఖర్చుల నిమిత్తం కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో సేకరించిన 15వేల రూపాయలను సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. నిరుపేద కుటుంబం కావడంతో నీలోఫర్లో వైద్యం చేయించుకోవడం, హెల్పింగ్ హాండ్స్ వారికి ఆర్థిక సహాయం అందించడం హర్షనీయమన్నారు. చిన్నారి భావన త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి,కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా దువ్వ ప్రవీణ్ సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము, కూన భానుచందర్, పిల్లి మల్లేష్. సి ఎ బొడ్డుపల్లి మల్లికార్జున్, పొగాకు మల్లేష్ యాదవ్, గిరి వెంకటయ్య, అందుగుల పరమేష్, సదానందం, కుంభం గిరి, ఎండి లతీఫ్, ఆడెపు సతీష్,గోవర్ధన్, సుబ్బు,భూతరాజు అంజన్ కుమార్, గుండెబోయిన రవి, కేసాని రాజు, శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి నాటకాలను ప్రోత్సహించాలి



**ఆమనగల్లు, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** వీధి నాటకాల కళాకారులను ప్రోత్సహించాలని ప్రముఖ సంఘ సేవకులు, ఆమనగల్లు మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము అన్నారు. కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామంలో జరుగుతున్న ఎల్లమ్మ వీధి నాటకానికి శనివారం రాత్రి ఆయన హాజరై వీక్షించారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ.. అంతరించిపోతున్న వీధి నాటకాలను కాపాడుకోవాల్సి బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వీధి నాటకాలను వీక్షిస్తూ వాటిలో ఉన్న సారంశాలను తెలుసుకోవాలన్నారు. అనంతరం కళాకారులకు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కళాకారులు వీర్లపల్లి లక్ష్మయ్య, వీర్లపల్లి శేఖర్, ఎర్రవలి మహేష్, పుట్టల జంగయ్య, గొల్లపల్లి వెంకటేష్, వీర్లపల్లి రోశయ్య మహేష్ నాయకులు శ్రీను నాయక్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## మండ్లి జంగమ్మకు ఘన నివాళి



**ఆమనగల్లు, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు మండలం శంకర్ కొండ తండా సర్పంచ్ మండ్లి రాములు మాతృమూర్తి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం నేతలు ఘన నివాళి అర్పించారు. టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మున్సిపల్ ఛైర్మన్ పత్యానాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, అనిత శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కాలే మల్లయ్య, ఎంగలి ప్రసాద్, అండేకార్ రాజు, అంబర్ సింగ్, కిషన్ నాయక్, పత్య నాయక్, అడ్వకేట్ గణేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, షాబొద్దీన్, నాజర్, శ్రీధర్ నాయక్, కుమార్ గౌడ్, హరిలాల్, శ్రీను నాయక్, సురేష్ నాయక్, శివాజీ, పాండు, ప్రశాంత్ నాయక్, రాజ్ కుమార్ ప్రథమ వర్ధంతి సభ వేదికపైకి చేరుకొని జంగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## ఘనంగా హనుమాన్ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన



**కరీంనగర్ రూరల్ , ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బొమ్మకల్ 6వ డివిజన్‌లో మహిళా సంఘం భవనం వద్ద నూతనంగా నిర్మించిన హనుమాన్ దేవాలయం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా జరిగింది.కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మేయర్ మరియు కార్పొరేటర్లకు ఆశీర్వచనాలు అందించారు.ఈ కార్యక్రమంలో 6వ డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేష్, 5వ డివిజన్ కార్పొరేటర్ గాదె స్వరూప--శ్రీనివాస్, 4వ డివిజన్ కార్పొరేటర్ భూపతి రవీందర్, నగునూర్ గ్రామ సర్పంచ్ సాయిల్ల శ్రావణి--మహేందర్, రైల్వే బోర్డు సభ్యులు పాశం తిరుపతి, సాయవేణి సదానందం, గాలిపెల్లి నారాయణ, గాలిపెల్లి లక్ష్మణ్, శ్రీ రామోజు కిరణ్, పెద్ది లక్ష్మణ్, పోగుల సాయి చంద్, గాలిపెల్లి వెంకన్న, గాలిపెల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మరియు కార్పొరేటర్లు దేవాలయం అభివృద్ధికి సహకరించేందుకు కట్టుబడి ఉన్నారని తెలిపారు.

## అధిక లాభాల పేరుతో వీఐపీస్ కంపెనీ మోసం

-- ఏజెంట్లు అరెస్ట్




**నల్లగొండ, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అధిక లాభాలు, క్యాష్‌బ్యాక్ ఆఫర్ల పేరుతో ప్రజలను మోసం చేసిన వీఐపీస్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మరోసారి "వేవ్" పేరుతో మోసం చేయాలని యత్నం చేసింది. ఈ సమాచారం ఆధారంగా నల్లగొండ రూరల్ పోలీసులు దాడి చేసి 10 మంది ఏజెంట్లను అరెస్ట్ చేసి, 10 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.నిందితులు సభ్యత్వ రుసుములు, రిఫరల్ కమిషన్, ట్రేడింగ్, ప్రాపర్టీస్, క్యూఆర్ కోడ్ వ్యవస్థల పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేసి ప్రజలను మోసం చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రధాన నిందితుడు వినోద్ తుకారాం ఖుటే సహా పలువురు పరారీలో ఉన్నారు.ఈ కేసు క్రైమ్ నం.64/2025 కింద నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రజలు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఇలాంటి ఆన్‌లైన్ పెట్టుబడులకు లోనవ్వవద్దని, మోసగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు.

## ఘనంగా ఆల్ ఇండియా పోస్టల్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఐదవ ద్వైవార్షిక సమావేశం




**నల్లగొండ ,ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** నల్లగొండలోని రెన్సీ ఫంక్షన్ హాల్ లో అంబేద్కర్ జయంతి కార్యక్రమము ఘనంగా పోస్టల్ ఎంప్లాయిస్ నిర్వచించారు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా నల్లగొండ పోస్ట్మాస్టర్ స్వర్ణలత సెక్రెటరీగూగుల్ శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా. చలపతిగిరి కొడంగల్ యాదయ్య. గోవర్ధన్ పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. ఉద్యోగులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అంబేద్కర్ సంస్కరణలను, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.నల్గొండ పరిధిలో పోస్ట్మాస్టర్ లు అంకులయ్య. తోడేటి వీర స్వామి.. ప్రసాద్. అరుణ కుమారి సుదర్శన్.. నాగేష్. గ్రామీణ తపాలా ఉద్యోగుల నాయకులు బెల్లం రామస్వామి రామస్వామి వెంకటయ్య యాదయ్య లక్ష్మీనరసింహ. కే కవిత.. నూతనంగా ఎన్నికైన కోశాధికారిగా పోచంపల్లి ఎస్ఓ కె. మారయ్య ఎన్నికైనారు ఈ కార్యక్రమము నల్గొండ. ఉమ్మడి జిల్లా నుండి తరలివచ్చినారు జయంతి కార్యక్రమంలో ఏప్రిల్ జన్మించిన మహనీయులందరినీ స్మరించుకుంటూ ఎస్సీ ఎస్టీ యూనియన్ నేడు నూతనంగా బాడీ ఎన్నుకున్నారు అనంతరం నూతన కమిటీని ఘనంగా సన్మానించారు

## మతిస్థిమితం లేక మహిళ మిస్సింగ్ -- కేసు నమోదు

**షాద్ నగర్, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** షాద్ నగర్ పట్టణానికి చెందిన పద్మమ్మ అనే మహిళ మతిస్థిమితం సరిగా లేక ఇంటి నుండి బయటికి వెళ్లిపోయిన ఘటన చోటుచేసుకుంది.ఏప్రిల్ 8న ఇంటి నుండి వెళ్లిపోయిన ఆమెపై కుటుంబ సభ్యులు 9న ఫిర్యాదు చేయడంతో షాద్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.మహిళను ఎవరైనా గుర్తిస్తే వెంటనే షాద్ నగర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.



## ఇంటర్ పరీక్షల్లో నల్గొండకు 12వ స్థానం




**నల్లగొండ ,ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదలయ్యాయి. నల్గొండ లో రెగ్యులర్ విద్యార్థులు 11,030 మంది పరీక్షలు రాయగా 8128 మంది పాసై 73.69 శాతంతో స్టేట్లో 12వస్థానంలో నిలిచింది. ఇక రెగ్యులర్ ఒకేషనల్లో 1905 మందికి 1294మంది పాసై 67.93 శాతంతో 28వ స్థానంలో నిలవగా రెగ్యులర్ ప్రైవేట్ లో 854 మందికి 260 మంది పాసై 30.44%తో 22వ స్థానంలో నిలిచింది. ఒకేషనల్ ప్రైవేట్లో 116 మందికి 62 మంది పాసై 53.45%తో 15వ ప్లేస్ వచ్చింది.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ విద్యార్థిని



**తిప్పర్తి, ఏప్రిల్ 12 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ రాష్ట్రంలో 2026 ఇంటర్మీడియట్ ఫలితాల్లో తిప్పర్తి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీ విద్యార్థిని జెర్రిపోతుల.శ్రీలత అద్భుత ప్రతిభ కనబరిచింది. ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆమె 986/1000 మార్కులు సాధించి జిల్లాస్థాయిలో స్థానం తోపాటు మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. రైతు కుటుంబం నుండి వచ్చిన ఈ విద్యార్థిని విజయంపై కాలేజీ ప్రిన్సిపాల్ ఏ అపర్ణ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఆమె కృషి, పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కూడా ఆమె విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## ఘనంగా వేంకటేశ్వరస్వామి తిరుకల్యాణం



**వినోభా నగర్, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని తిరుకల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది.వేదపండితుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తిరుకల్యాణ విశిష్టతను భక్తులకు వివరించారు. పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, జీవితకాల సభ్యులు, భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.సుంకు గోపి రాఘవేంద్ర అన్నప్రసాదానికి ద్రవ్య సహాయం అందించారు. 400 మందికి పైగా భక్తులు ఉత్సాహంగా పాల్గొని వేంకటేశ్వరస్వామి అనుగ్రహాన్ని పొందారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

## మంత్రి పొన్నం ప్రభాకర్




**హుస్నాబాద్, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : చిగురుమామిడి మండలంలో రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆయిల్ ఫామ్ పంట ద్వారా రైతులు అధిక ఆదాయం పొందగలరని, ఈ విషయంలో తాను గ్యారంటీ ఇస్తానని ఆయన స్పష్టం చేశారు.ఆదివారం చిగురుమామిడి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 24 మంది రైతులకు రూ.40.80 లక్షల విలువైన రోటావేటర్లు, బెయిలర్లు, పవర్ స్ప్రేయర్లు వంటి పరికరాలను పంపిణీ చేశారు. చిన్న గ్రామాల్లో కనీసం 50 ఎకరాలు, పెద్ద గ్రామాల్లో 100 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని సూచించారు. సర్పంచులు ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.నంగునూరు మండలం నర్మెట్టలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించామని, రైతుల ఉత్పత్తిని అక్కడే కొనుగోలు చేస్తామని మంత్రి తెలిపారు. అశ్వరావుపేట ఆయిల్ ఫామ్ సాగులో ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. గడ్డి మోపులు కట్టే బెయిలర్లకు అధిక డిమాండ్ ఉందని, వాటిని కూడా అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ఎలాంటి ఇబ్బందులు లేవని మంత్రి వివరించారు. 5 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని సూచించారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల నిర్మాణానికి రైతులు సహకరించాలని కోరుతూ త్వరలో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కొత్తపెల్లి--హుస్నాబాద్ ఫోర్ లైన్ రోడ్ పనులకు కూడా సహకారం కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కోసం మంత్రి స్థలాన్ని పరిశీలించారు. సుమారు 4 ఎకరాల్లో 1 నుంచి 12వ తరగతి వరకు ఆధునిక సౌకర్యాలతో పాఠశాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రైమరీ, హైస్కూల్, జూనియర్ కాలేజీ ఒకే ప్రాంగణంలో ఉండేలా చర్యలు తీసుకుంటామని, కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తామని మంత్రి పేర్కొన్నారు.

# ఎల్లమ్మ చెరువుల అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్




**హుస్నాబాద్, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ పట్టణంలోని కొత్త చెరువు, ఎల్లమ్మ చెరువు, పల్లె చెరువుల అభివృద్ధి పనులను రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి పల్లె చెరువు కట్ట సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణ డ్రైనేజీ నీరు కొత్త చెరువులోకి చేరకుండా ప్రత్యేక ఫీడర్‌కు మళ్లించే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. చెరువుల అభివృద్ధి పనుల్లో నాణ్యత ఉండాలని స్పష్టం చేశారు.ఎల్లమ్మ చెరువులో నిర్మాణంలో ఉన్న గ్లాస్ బ్రిడ్జి పనులను పరిశీలించి, గ్రీనరీ లాన్ అభివృద్ధిపై సూచనలు ఇచ్చారు. కట్టపై ఓపెన్ జిమ్, గుట్టపై వ్యూ పాయింట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎల్లమ్మ ఆలయ పరిసరాల్లో భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న షెడ్లను పరిశీలించి, కొత్తగా నిర్మితమవుతున్న పోచమ్మ ఆలయాన్ని కూడా సందర్శించారు. హుస్నాబాద్ 8, 9వ వార్డులకు సంబంధించిన శ్మశాన వాటిక కోసం స్థలాన్ని పరిశీలించి పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. పల్లె చెరువు అభివృద్ధి పనులతో పాటు బతుకమ్మ మెట్లు, కట్ట బండ్ చుట్టూ రైలింగ్ నిర్మాణంపై కూడా మంత్రి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ తదితర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.ఈ పరిశీలనతో హుస్నాబాద్ పట్టణంలోని చెరువులు సుందరీకరణతో పాటు ప్రజలకు వినోదం, ఆధ్యాత్మికత, ఆరోగ్య పరిరక్షణకు కేంద్రాలుగా మారనున్నాయి.


# తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగంలో భారీ చేరికలు



**రంగారెడ్డి, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బత్తిని రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జాగృతిలో భారీ చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా విద్యార్థులు చేరారు.ఈ సందర్భంగా విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాము యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవీన్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భగతి యాదవ్ పాల్గొన్నారు. జాగృతిలో చేరిన విద్యార్థులు తెలంగాణ ఆత్మగౌరవం, సాంస్కృతిక వారసత్వం, విద్యార్థి హక్కుల కోసం కృషి చేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు.కవిత మాట్లాడుతూ, తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని, విద్యార్థులు సమాజంలో మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. విద్యార్థులు జాగృతిలో చేరడం ద్వారా రాష్ట్ర అభివృద్ధి, విద్యా రంగం, సాంస్కృతిక పరిరక్షణలో భాగస్వామ్యం అవుతారని ఆమె పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఈ చేరికలు జాగృతి విద్యార్థి విభాగానికి కొత్త ఉత్సాహాన్ని నింపాయి. విద్యార్థులు సమాజానికి సేవ చేయాలని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం మరింత బలోపేతం అవుతుందని, యువతలో చైతన్యం పెరుగుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇంటర్ ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు





**ఆమనగల్లు, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఈ ఏడాది ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించారు. ఆదివారం విడుదలైన ద్వితీయ సంవత్సరంలో ఫలితాల్లో 93% ఉత్తీర్ణత నమోదైంది. ఎంపీసీలో హజారియాకు 919 మార్కులు, బైపీసీలో హాసినికి 949 మార్కులు, సీఈసీలో చరణ్ 955 అత్యుత్తమ మార్కులతో సత్తా చాటారు. అధ్యాపకుల కృషి, విద్యార్థుల శ్రమ ఫలితంగా ఈ విజయాలు సాధ్యమయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు.

# రైలు బండి ఢీకొని మహిళ మృతి

**షాద్ నగర్, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** షాద్ నగర్‌లో రైలు బండి ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. రామ్‌నగర్ కాలనీకి చెందిన మునావత్ గోరి (56) కూరగాయలు కొనడానికి వెళ్లే క్రమంలో ప్రమాదవశాత్తు రైల్వే ట్రాక్ వద్ద రైలు బండి తగిలి మృతి చెందారు. స్టేషన్ మాస్టర్ ఠాగూర్ ఫిర్యాదు మేరకు రైల్వే హెడ్ కానిస్టేబుల్ దిల్లీ మల్లేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# సరస్వతీ శిశు మందిర్‌లో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



**కరీంనగర్, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ టౌన్‌లోని సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బల్మూరి కరుణాకర్ రావు, ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, ఎలగందుల సత్యనారాయణ, గట్టు శ్రీనివాస్, గుర్రాల మహేశ్వర్ రెడ్డి, శ్రీరాం మొండయ్య, బొడ్ల శ్రీనివాస్--బొడ్ల గీతారాణి హాజరై ల్యాబ్‌ను ప్రారంభించి విద్యార్థులతో మాట్లాడారు. కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో రాణించాలని విద్యార్థులకు సూచించారు.పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ మాట్లాడుతూ ఈ కొత్త కంప్యూటర్ ల్యాబ్ ద్వారా విద్యార్థుల్లో డిజిటల్ స్కిల్స్ పెంపొందుతాయని, ప్రాక్టికల్ జ్ఞానం పెరుగుతుందని తెలిపారు.ల్యాబ్ ఏర్పాటు పట్ల డాక్టర్ చక్రవర్తుల రమణచారి, కొత్తూరి ముకుందం, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకుళ దేవి, మేచినేని దేవేందర్ రావు, రాపర్తి శ్రీనివాస్, పాక పావన కృష్ణ, కొలుగురి సదాశివ రెడ్డి, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులల శ్యామ్, తాటి రాజేశ్వర్ రావు, తణుకు మహేష్, ఆచార్యులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ ల్యాబ్ ప్రారంభంతో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంలో ముందడుగు వేసి, డిజిటల్ యుగానికి తగిన నైపుణ్యాలను సాధించగలరని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మార్కెట్‌లో ట్రాఫిక్ రద్దీతో పార్కింగ్ సంక్షోభం



**కరీంనగర్, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కరీంనగర్ నగరంలోని మార్కెట్ ప్రాంతంలో పార్కింగ్ సమస్యలు తీవ్రంగా మారాయి. వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి గంజ్ హై స్కూల్, టవర్ సర్కిల్, పోస్ట్ ఆఫీస్ రోడ్డు, రాజీవ్ చౌక్, షాపింగ్ మాల్స్ వరకు వాహనాలను నిలిపే సదుపాయం లేకపోవడంతో ప్రజలు రోడ్డుపైనే వాహనాలను పార్క్ చేస్తున్నారు.పెళ్లిళ్ల సీజన్ కావడంతో పాటు నిత్యావసర వస్తువుల కోసం మార్కెట్‌కు వచ్చే ప్రజలు వాహనాలను రోడ్డుపైనే నిలిపివేయడం వల్ల ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. ప్రమాదాలకు గురయ్యే అవకాశం కూడా పెరుగుతోంది.ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్రజలు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, ట్రాఫిక్ యంత్రాంగానికి విన్నవించారు. తక్షణ చర్యలు తీసుకొని పార్కింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# వీధి దీపాల సమస్యతో తీవ్ర ఇబ్బందికి గురవుతున్న ప్రజలు



**కరీంనగర్, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కరీంనగర్ పట్టణంలోని కట్ట రాంపూర్ దుర్గా భవాని నగర్ గిద్ద పెరుమాండ్ల గుడి (జి.పి. గ్రౌండ్) వెళ్లే మార్గంలో స్ట్రీట్ లైట్లు వెలగకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాయంత్రం వేళల్లోనే చీకట్లు కమ్మేయడంతో ఆ మార్గంలో వెళుతున్న పాదచారులు, జి.పి. గ్రౌండ్‌కు వెళ్లే వాకర్స్, సైకిళ్లపై వెళ్లే పిల్లలు ప్రమాదాల బారిన పడే పరిస్థితి ఏర్పడుతోంది.ప్రజలు మున్సిపాలిటీ అధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కొత్త స్ట్రీట్ లైట్ పోల్స్ ఏర్పాటు చేసి, పాత వీధి దీపాలను పునరుద్ధరించాలని విన్నవిస్తున్నారు. స్థానికులు ఈ సమస్యను పరిష్కరించకపోతే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరిస్తూ, పట్టణ పరిశుభ్రతతో పాటు భద్రతకూ ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు.

# లీకేజీ అవుతున్న మంచినీటి పైపులైన్ మరమ్మత్తులు



**కరీంనగర్, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ ప్రాంతంలోని కట్టరాంపూర్ నుండి మానేరు డ్యాం వెళ్లే దారిలో నాగన్న చౌరస్తా వద్ద ఇంటింటికి మంచినీటి సరఫరా చేసే పైపులైన్ లీకేజీకి గురైంది. పైపులో ఏర్పడిన గుంత కారణంగా రోడ్డుపైకి నీరు ప్రవహించి స్థానికులకు ఇబ్బందులు కలిగింది. ఈ సమస్యను స్థానిక ప్రజలు డివిజన్ కార్పొరేటర్, మున్సిపల్ లైన్‌మెన్, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మున్సిపల్ అధికారులు శనివారం రోజున లీకేజీ మరమ్మత్తు పనులను ప్రారంభించారు. గుంతను పూడ్చివేసి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలు స్థానిక కార్పొరేటర్‌తో పాటు మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడంలో అధికారులు చూపిన చొరవను స్థానికులు అభినందించారు.

# పట్టణ భద్రతను మరింత బలోపేతం చేయడానికి సీసీ కెమెరాల ఏర్పాటు




**హుస్నాబాద్, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

హుస్నాబాద్ బస్టాండ్‌లో సీసీ కెమెరాలు లేకపోవడంతో దొంగతనాలు జరుగుతున్నాయని పత్రికల్లో వచ్చిన వార్తలకు వెంటనే స్పందించిన హుస్నాబాద్ సీఐ, ఎస్ఐలు తక్షణ చర్యలు తీసుకొని బస్టాండ్‌లో ఐదు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ చర్య పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ పోలీసులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల భద్రత కోసం తీసుకున్న ఈ చర్యతో దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను నివారించవచ్చని స్థానికులు అభిప్రాయపడ్డారు. హుస్నాబాద్ శాసనసభ్యులు, మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని పట్టణంతో పాటు 20 వార్డుల్లో పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు హుస్నాబాద్ డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు కవ్వ వేణుగోపాల్ రెడ్డి మంత్రి గారిని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. పట్టణ భద్రతను మరింత బలోపేతం చేయడానికి సీసీ కెమెరాల ఏర్పాటు కీలకమని ప్రజలు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ




**పెద్దపల్లి, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలలో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విభాగంలో జై హరీష్ 990, అనుశ్రీ 987, శ్రీహర్షిని 980, వర్షిత్ 958, అరుణ్ తేజ 872 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో సనాం మెహవీన్ 987, రణ సిఫా 966, వంశిక 951 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో లక్ష్మీ ప్రియ 943 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం విభాగంలో సీఈసీ విద్యార్థులు వర్షిత 451, సాయి చరణ్ 444 మార్కులు సాధించగా, బైపీసీ విభాగంలో శ్రీ వైష్ణవి 440, 429 మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో సాదియా 410 మార్కులు సాధించి కార్పొరేట్ కళాశాలలకు దీటుగా రాష్ట్ర స్థాయి ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులు జక్కం హరీష్ (ఎంపీసీ), సనాం మెహవీన్ (బైపీసీ) తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గాయత్రి కళాశాల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు, అధ్యాపక బృందానికి, పోషకులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు రానున్న రోజుల్లో ఉన్నత విద్యను అభ్యసించి మరింత ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు.

# ఘనంగా రెనీ హాస్పిటల్ ప్రారంభోత్సవం

## రోబోటిక్ కీళ్ల మార్పిడి యంత్రం ఆవిష్కరణ

**కరీంనగర్, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ నగరంలోని ఇందిరా నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రెనీ హాస్పిటల్ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి--డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరై ఆసుపత్రి యాజమాన్యం పేద ప్రజల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య లక్కీ డ్రాను ప్రారంభించారు. ఈ సందర్భంగా 29వ డివిజన్ కార్పొరేటర్ సోమిడి వేణు, 51వ డివిజన్ కార్పొరేటర్ బండారి వేణు పాల్గొని ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. వైద్య బృందం, సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అదే రోజు శ్రీపురం కాలనీ ఆంజనేయ స్వామి శివాలయ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం జరిగింది. గత ప్రభుత్వం హయంలో మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ రావు సహకారంతో ఎంపీ నిధుల నుండి 10 లక్షల రూపాయలు కేటాయించగా, మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కలిసి పనులను ప్రారంభించారు. కాలనీ వాసులు ఘన స్వాగతం పలికి అతిథులను సన్మానించారు. ఇక రెనీ హాస్పిటల్‌లో ఉత్తర తెలంగాణలోనే మొట్టమొదటిసారిగా రోబోటిక్ మోకాలు కీలుమార్పిడి చికిత్స యంత్రాన్ని ప్రారంభించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి గంగుల కమలాకర్






కలిసి ఐదు కోట్ల రూపాయల విలువైన వాలిస్ కంపెనీ రోబోటిక్ సర్జరీ యంత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం లక్కీ డ్రా ద్వారా 15 మందికి ఉచిత కీళ్ల మార్పిడి చికిత్సకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, అత్యాధునిక వైద్య సదుపాయాలను జిల్లా కేంద్రాల్లో అందుబాటులోకి తెచ్చిన రెనీ హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డా. బంగారి స్వామి, డా. రజనీ ప్రియదర్శినిని అభినందించారు. చైర్మన్ డా. బంగారి స్వామి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం తన తల్లి తండ్రులైన బంగారి లక్ష్మి, మైసయ్య పేరుపై యాభై లక్షల రూపాయల విలువైన సర్జరీలను ఉచితంగా నిర్వహిస్తున్నామని, వైద్య సేవకే తమ కుటుంబం అంకితం అని తెలిపారు.

ఈ లక్కీ డ్రా కార్యక్రమాన్ని యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయడం ద్వారా పూర్తి పారదర్శకంగా నిర్వహించామని, 180 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో 15 మందిని ఎంపిక చేసి వారికి ఉచితంగా చికిత్స అందిస్తామని, మిగతా వారికి తక్కువ ఖర్చుతో ఆపరేషన్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జి.వి. రామకృష్ణా రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పొన్నం అనిల్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, రఘువీర్ సింగ్, మాజీ మేయర్ రవీందర్ సింగ్, నేతి రవి వర్మ, కార్పొరేటర్లు సరిల్ల రాజ కుమారి ప్రసాద్, సోమిడి వేణు, బండారి వేణు, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రెహమాన్, అబ్దుల్ గఫార్ లయన్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బోయినపల్లి నర్సింగ రావు, లయన్స్ క్లబ్ నాయకులు కెప్టెన్ డా. బుర్ర మధుసూదన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మహేందర్, సురేందర్, ఐఎంఏ అధ్యక్షులు డా. ఆకుల శైలజ, సెక్రటరీ డా. మహేష్ బాబు, తానా అధ్యక్షుడు డా. అనమల్ల నరేష్, సెక్రటరీ డా. వంశీధర్ రెడ్డి, రెనీ హాస్పిటల్ వైద్యులు డా. నిఖిల్ లక్ష్మణ్, డా. కృష్ణా రెడ్డి, డా. సందానం, డా. తులసీరాం, డా. శ్రీనివాస్, నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ బాబు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, వాలిస్ కంపెనీ ప్రతినిధులు భాస్కర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్‌లో రెనీ హాస్పిటల్ ప్రారంభం, రోబోటిక్ సర్జరీ యంత్రం ఆవిష్కరణతో వైద్య రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని ప్రజలు అభిప్రాయపడ్డారు.

# ఇంటర్ తర్వాత ఏ దారి?





## విద్యార్థుల భవిష్యత్తుకు సరైన మార్గదర్శకం

ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలయ్యాక ప్రతి విద్యార్థి జీవితంలో ఒక కీలక మలుపు ప్రారంభమవుతుంది. ఈ దశలో తీసుకునే నిర్ణయాలు వారి భవిష్యత్తును నిర్మిస్తాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి సరైన మార్గాన్ని ఎంచుకోవడం అత్యంత అవసరం. ప్రస్తుతం చాలామంది విద్యార్థులు "డిగ్రీ చేయాలా? డిప్లమా చేయాలా? లేక వెంటనే ఉద్యోగం వైపు అడుగులు వేయాలా?" అనే సందిగ్ధంలో ఉంటున్నారు. ఈ సందేహాలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. సబ్జెక్టు పటిమ, నిర్ణయానికి పునాదివిద్యార్థి ఏ సబ్జెక్టులో బలంగా ఉన్నాడో తెలుసుకోవడం చాలా ముఖ్యమైనది.

మ్యాథ్స్, సైన్స్ లో ఆసక్తి ఉన్నవారు ఇంజినీరింగ్, టెక్నికల్ కోర్సులు వైపు వెళ్లవచ్చు. బయాలజీ లో పటిమ ఉంటే మెడికల్, ఫార్మసీ, నర్సింగ్ రంగాలు మంచి అవకాశాలు కలిగిస్తాయి, ఆర్ట్స్, కామర్స్ లో ఆసక్తి ఉన్నవారు డిగ్రీ, సివిల్స్, బ్యాంకింగ్ వంటి రంగాల్లో ఎదగవచ్చు. ఆర్థిక పరిస్థితి ప్రాధాన్య అంశం ప్రతి కుటుంబం పరిస్థితి వేరు. ఖర్చులు భరించే సామర్థ్యం ఆధారంగా కోర్సు ఎంపిక అవసరం, తక్కువ ఖర్చుతో త్వరగా ఉద్యోగం పొందాలనుకునేవారికి డిప్లమా కోర్సులు మంచి ఎంపిక ఆర్థికంగా స్థిరంగా ఉన్నవారు దీర్ఘకాలిక కోర్సులు (డిగ్రీ, ప్రొఫెషనల్ కోర్సులు) ఎంచుకోవచ్చు, ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అవకాశాలనువినియోగించుకోవాలి

**డిప్లమా vs డిగ్రీ -- ఏది ఎంచుకోవాలి?**

డిప్లమా త్వరగా ఉద్యోగ అవకాశాలు, టెక్నికల్ నైపుణ్యాలకు వంటి అవకాశాలు ఉంటాయి.

డిగ్రీ చదివే వారికి విస్తృత అవకాశాలు, ఉన్నత చదువులకు మార్గం, ప్రభుత్వ ఉద్యోగాలకు ఎక్కువ అవకాశాలు.

త్వరగా ఉద్యోగం -- సరైన దారి?

కొంతమంది విద్యార్థులు కుటుంబ పరిస్థితుల వల్ల త్వరగా సంపాదించాలనుకుంటారు.

ఇలాంటి వారుపోలీస్, ఆర్మీ, రైల్వే, గ్రూప్ ఉద్యోగాల కోసం ప్రిపరేషన్ ప్రారంభించవచ్చు.

స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు చేసి స్వయం ఉపాధి వైపు అడుగులు వేయవచ్చు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర, విద్యార్థులపై ఒత్తిడి చేయకుండా, వారి ఆసక్తిని గుర్తించి మార్గనిర్దేశనం చేయాలి.

వారిలో నమ్మకం పెంచడం, సరైన సమాచారాన్ని ఇవ్వడం కీలకం.

సమగ్ర సూచన, విద్యార్థి తన ఆసక్తి, ప్రతిభ, కుటుంబ పరిస్థితులను సమన్వయం చేసుకుని నిర్ణయం తీసుకోవాలి. ఒక నిర్ణయం జీవితాన్ని మార్చగలదు. అందుకే తొందరపాటు కాకుండా ఆలోచించి ముందడుగు వేయాలి. భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది కావున సరైన దారిని ఎంచుకోండి ఇక మీ వంతే.

**గంగవరం రామకృష్ణారెడ్డి**
**(సీనియర్ జర్నలిస్ట్)**



# పలు వివాహ కార్యక్రమం లకు హాజరయిన కాటసాని బ్రదర్స్

**బనగానపల్లె, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

బనగానపల్లె నియోజకవర్గంలో పలు వివాహ కార్యక్రమాలకు హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి , నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి ,అవుకు మండల వైఎస్ఆర్సిపి పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి తదితరులు



# నోరూరించే లస్సీ 'ఫలుదా'

- వేసవిలో దాహార్తిని తీరుస్తున్న వైనం
- పట్టణంలో పలు చోట్ల సెంటర్లు
- ఇష్టంగా రుచిచూస్తున్న ప్రజలు






**ఆమనగల్లు, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** వేసవిలో లస్సీతో పాటు 'ఫలుదాకు ఎంతో క్రేజీ ఉంటుంది. కేవలం వేసవిలోనే ఫలుదా లభిస్తుండడం విశేషం. హైదరాబాద్ తరహాలో పట్టణ కేంద్రంలో ఫలుదా లభిస్తుంది. ఆమనగల్లు పట్టణంలో పలుచోట్ల ఫలుదా సెంటర్లు ఏర్పాటు చేశారు. ప్రజలు ఫలుదాను ఇష్టంగా రుచిచూస్తున్నారు. వేసవిలో దాహార్తి తీర్చడంతో పాటు ఎన్నో పోషక గుణాలున్న ఫలుదాకు విపరీతమైన క్రేజ్ ఉంది. ఫలుదా ధర గ్లాసు రూ. 40.

**ఫలుదా తయారీ విధానం**

పాలలో సబ్జి విత్తనాలు కలిపి గంటపాటు ఫ్రిజ్లో ఉంచుతారు. అనంతరం సబ్జితో కూడిన పాలను గ్లాసులో వేసి అందులో భోవా, వివిధ రకాల డ్రైఫ్రూట్లను వేసి దానిపైన మీగడ ఐస్క్రీం వేసి వినిదారులకు అందిస్తారు. వేసవిలో ఇతర జ్యూస్ల కంటే ఫలుదాకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది.

**లస్సీ ప్రత్యేకం**

పెరుగుతో తయారుచేసే లస్సీకి కూడా ప్రముఖమైన స్థానం ఉంది. ఈ లస్సీ మారుమూల గ్రామీణ ప్రాంతంలో కూడా లభిస్తుంది. గతంలో గ్లాసులో పెరుగు పోసి ఇచ్చేవారు. ప్రస్తుతం పెరుగులో డ్రైఫ్రూట్స్తో పాటు భోవా, చెర్రీస్ వేస్తుండడంతో చాలా రుచికరంగా ఉంటుంది. చల్లదనం కోసం చాలా మంది లస్సీని తాగుతున్నారు. లస్సీ ధర గ్లాసు రూ.30 నుంచి 40. వరకు లభిస్తుంది.

# తెలంగాణ గర్వంగా నిలిచిన ఆకోజు హాసిని



**సిరోలు, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహబూబాబాద్ జిల్లా సిరోలు మండలం ఉప్పరగూడెం గ్రామానికి చెందిన ఆకోజు హాసిని విద్యా రంగంలో అరుదైన ఘనత సాధించింది. ఇంటర్ మొదటి సంవత్సరంలోనే స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఆమె, ద్వితీయ సంవత్సరంలో 991 మార్కులు సాధించి మరోసారి ప్రతిభను చాటింది.గ్రామీణ ప్రాంతానికి చెందిన సాధారణ కుటుంబం నుంచి రాష్ట్ర స్థాయిలో మెరిసిన హాసిని విజయం ఆమె కృషి, పట్టుదల, క్రమశిక్షణకు నిదర్శనం. తల్లిదండ్రులు ఆకోజు శ్రీనివాస్ -- అనిత చేసిన త్యాగాలు, ప్రోత్సాహం ఈ విజయానికి పునాది అయ్యాయి.గ్రామ ప్రజలు హాసిని విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వదించారు.

# మండ్లి జంగమ్మకు ఘన నివాళి



**ఆమనగల్లు, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు మండలం శంకర్ కొండ తండా సర్పంచ్ మండ్లి రాములు మాతృమూర్తి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం నేతలు ఘన నివాళి అర్పించారు. టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మున్సిపల్ ఛైర్మన్ పత్యానాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, అనిత శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కాలే మల్లయ్య, ఎంగలి ప్రసాద్, అండేకార్ రాజు, అంబర్ సింగ్, కిషన్ నాయక్, పత్య నాయక్, అడ్వకేట్ గణేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, షాబొద్దీన్, నాజర్, శ్రీధర్ నాయక్, కుమార్ గౌడ్, హరిలాల్, శ్రీను నాయక్, సురేష్ నాయక్, శివాజీ, పాండు, ప్రశాంత్ నాయక్, రాజ్ కుమార్ ప్రథమ వర్ధంతి సభ వేదికపైకి చేరుకొని జంగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

-- ఎమ్మెల్యే విజయరమణారావు



బురహన్ మియాపేట్ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న విప్ఎమ్మెల్యే విజయ రమణారావు



ఇందిరమ్మ గృహాలను ప్రారంభిస్తున్న విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు

**ఎలిగేడు, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజాసంక్షేమం, అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు.ఎలిగేడు మండలం బురహాన్మియాపేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం మరియు రూ.10 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల పనులు ప్రారంభించారు. నర్సాపూర్ గ్రామంలో కూడా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు ఇండ్లు ఇవ్వకుండా అన్యాయం చేసింది. ప్రస్తుత ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, మధ్యాహ్న భోజన పథకాలను అమల్లోకి తెచ్చింది. రైతులు వరి పంటకు మాత్రమే పరిమితం కాకుండా ఆయిల్ ఫామ్, కూరగాయల సాగుతో పంట మార్పిడి ద్వారా అధిక లాభాలు పొందాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎస్పీ ఆదేశాలతో దాండీ మార్చ్ 2.0 ప్రారంభం



**బాపట్ల ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** డ్రగ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ పిలుపుతో దాండీ మార్చ్ 2.0 సైకిల్ యాత్ర బాపట్లలో ప్రారంభమైంది. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపిఎస్ ఆదేశాలతో పోలీసు శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ సందర్భంగా బాపట్ల పట్టణ సీఐ రాంబాబు మాట్లాడుతూ మత్తు పదార్థాలు సమాజానికి ముప్పుగా మారుతున్నాయని, యువత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ యాత్రలో పోలీసు సిబ్బంది, యువత, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. డ్రగ్స్కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు.ఈ యాత్ర ద్వారా విద్యాసంస్థల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు చైతన్యం కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. వైబ్రేంట్స్ అఫ్ కాలం సంస్థ ఆధ్వర్యంలో ఈ యాత్ర రాష్ట్రవ్యాప్తంగా కొనసాగనుంది.

# కర్నె అరవింద్ మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు






**ఇబ్రహింపట్నం, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ ఉద్యమ నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ యువ నేత కర్నె అరవింద్ ఆకస్మిక మృతితో పార్టీకి తీరని లోటు ఏర్పడిందని జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు.అరవింద్ పార్థివ దేహానికి బిఆర్ఎస్ జెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ ఎంపీలు గడ్డం రంజిత్ రెడ్డి, బివి పాటిల్, మాజీ మేయర్ రామ్మోహన్, పలువురు రాష్ట్ర నాయకులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. "ఉద్యమకాలం నుండి ప్రత్యేక రాష్ట్ర సాధనలో అరవింద్ నిబద్ధతతో పని చేశాడు. చిన్న వయసులోనే ఆయన అకాల మరణం పార్టీకి, ఉద్యమానికి తీరని లోటు" అని మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ తరపున కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఈగ మల్లేశం



**హన్మకొండ, ఏప్రిల్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)** నూతన వధూవరులను కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ఆశీర్వదించారు. రిటైర్డ్ హెడ్ మాస్టర్ సందెల సత్యనారాయణ కుమార్తె దీప్తి – శ్రీ చరణ్ వివాహ మహోత్సవం హన్మకొండ ఏ.ఆర్.ఆర్ కన్వెన్షన్ హాల్ లో ఆదివారం జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మాజీ మేయర్ కక్కే సారయ్య, రవి ,శ్రీనివాస్, సంపత్ రావు, సంపత్ యాదవ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మెరిసిన కమ్మదనం గురుకుల బాలికల ప్రతిభ



**కమ్మదనం, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇంటర్మీడియట్ పరీక్షల్లో కమ్మదనం ప్రభుత్వ గురుకుల బాలికలు అద్భుత ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరంలో 79/79 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 100% ఫలితాలు నమోదు చేశారు. ప్రథమ సంవత్సరంలో 80 మందిలో 73 మంది ఉత్తీర్ణత సాధించి 91.25% ఫలితాలు సాధించారు.ఎంపీసీ విభాగంలో కే. శ్రావణి (990/1000), అఖిల (988/1000), బైపీసీ విభాగంలో లోహిత (990/1000), మిస్రీత (986/1000) టాపర్లుగా నిలిచారు. ప్రథమ సంవత్సరంలో రిధ్విక (465/470), ఐశ్వర్య (465/470), శృతి (464/470), బైపీసీ విభాగంలో భాగ్యశ్రీ (434/440), భావన (431/440) ప్రతిభ కనబరిచారు.విద్యార్థుల విజయంపై ప్రిన్సిపాల్ శారద అభినందనలు తెలిపారు.

# ఇరాన్‌కు ఆయుధాలిస్తే చాలాపెద్ద సమస్యలొస్తాయ్..


**చైనాకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వార్నింగ్**



**న్యూఢిల్లీ ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** యుద్ధం సమయంలో ఇరాన్‌కు చైనా ఆయుధాలు సరఫరా చేస్తున్నట్లు వెలువడిన నివేదికలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఇరాన్‌కు ఆయుధాలు పంపితే చైనా తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాంటి చర్యలను ఇకనైనా మానుకోవాలని వార్నింగ్ ఇచ్చారు. చమురు నౌకల ప్రయాణం కోసం హర్మూజ్‌ను తిరిగి తెరవడానికి వీలుగా సీమైన్స్‌ను తొలగించడంలో తమ దళాలు కృషి చేస్తున్నాయని ఆయన వెల్లడించారు. ఇరాన్‌తో చర్చలు విఫలమైనప్పటికీ అంతిమ విజయం తమదేనని పేర్కొన్నారు. ఇరాన్‌ను తాము సైనికపరంగా ఓడించామని ట్రంప్ అన్నారు. యుద్ధం విషయంలో నాటో వైపు నుంచి అమెరికాకు ఎలాంటి సాయం లభించలేదని చెప్పారు. అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు జరుగుతున్న సమయంలోనే.. ఇప్పటివరకు జరిగిన దాడుల్లో దెబ్బతిన్న తమ రక్షణ సామర్థ్యాలను వేగంగా పునర్నిర్మించుకోవడానికి ఇరాన్ చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో చైనా.. ఇరాన్‌కు భారీగా ఆయుధాలు సరఫరా చేస్తున్నట్లు అమెరికా నిఘా వర్గాలు గుర్తించాయని అంతర్జాతీయ మీడియా కథనాలు వెలువడ్డాయి. భుజం మీద పెట్టుకొని ప్రయోగించే షార్ట్ రేంజ్ మిసైల్ లాంచర్‌లను, ఇతర క్షిపణి వ్యవస్థలను టెహ్రాన్‌కు సరఫరా చేయడానికి బీజింగ్ ప్రణాళిక రచిస్తున్నట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. వారం రోజుల్లో అవి టెహ్రాన్‌కు చేరే అవకాశం ఉందని తెలిపాయి. తన పేరు బయటకురాకుండా ఉండేందుకు చైనా ఆయుధాలను ఇతర దేశాల మీదుగా ఇరాన్‌కు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వార్తలను వాషింగ్టన్‌లోని చైనా రాయబార కార్యాలయం ఖండించింది. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఏ పక్షానికి ఎలాంటి ఆయుధాలు సరఫరా చేయలేదని పేర్కొన్నది. అయితే చైనా నుంచి ఆయుధాలు అందినట్లు ఇరాన్ బహిరంగంగా వెల్లడించింది. కానీ, తాము అమెరికా విమానాలను విజయవంతంగా కూల్చడానికి చైనా ఆయుధాలను వాడలేదని, తమ అధునాతన రక్షణ వ్యవస్థలే యూఎస్ విమానాలను కూల్చడానికి ఉపయోగపడ్డాయని ఐఆర్‌జీసీ వెల్లడించింది.

# కర్ణాటక కాంగ్రెస్‌లో పదవుల పందేరం

**-ఢిల్లీకి 30 మంది ఎమ్మెల్యేలు**



**బెంగళూరు ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కర్ణాటక కాంగ్రెస్‌లో పదవుల పందేరం మరోసారి తెరపైకి వచ్చింది. మంత్రి పదవుల కోసం సుమారు 30 మంది సీనియర్ ఎమ్మెల్యేలు ఢిల్లీ బాటపట్టారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టేలా సీఎం సిద్దరామయ్యపై అధిష్టానం ఒత్తిడి తేవాలని డిమాండ్ చేస్తున్నారు. (ఖుతీఅఖ్ఖుఝ జశీఅస్త్రతీవం మీూాం) తమకు మంత్రి పదవులు దక్కకపోవడంపై సుమారు 30 మంది సీనియర్ శాసనసభ్యులు ఆవేదన చెందుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లైనా తమకు అవకావం ఇవ్వడం లేదని వారు ఆరోపించారు. కాగా, ఇటీవలి ఉప ఎన్నికల తర్వాత కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ కోసం డిమాండ్లు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో సుమారు 25 మంది సీనియర్ ఎమ్మెల్యేలు మార్చిలో రహస్యంగా విందు సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రివర్గంలో అవకాశాల కోసం పార్టీ అధిష్టానంపై ఒత్తిడి తేవాలని సమిష్టిగా నిర్ణయించారు. మరోవైపు వ్యూహాత్మక కార్యాచరణ అమలు చేసేందుకు కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యేలు సిద్ధమయ్యారు. సుమారు 30 మంది ఎమ్మెల్యేలు ఢిల్లీ బాటపట్టారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కలవాలని ఈ బృందం యోచిస్తున్నది. అలాగే అవకాశాన్ని బట్టి రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, రణదీప్ సుర్జేవాలా వంటి సీనియర్ నాయకులను కూడా కలిసేందుకు ప్రయత్నిస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే అశోక్ పట్టన్ తెలిపారు. కేబినెట్ విస్తరణ కోసమే తమ పర్యటన అని, వేరే అజెండా ఏమీ లేదని స్పష్టం చేశారు.


# ఎన్నికల ప్రచార ర్యాలీలు రద్దు చేసుకున్న టీవీకే అధినేత విజయ్



**న్యూఢిల్లీ ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎన్నికల సమయంలో ఏ పార్టీకైనా ప్రచారం చాలా ముఖ్యం. పార్టీ అధినేతలు ఎంత ఎక్కువగా ప్రచారం నిర్వహిస్తే, అంత ప్రభావం ఉంటుంది. అలాంటిది, తమిళనాడులో కొత్త పార్టీ అయిన టీవీకే అధినేత, నటుడు విజయ్ మాత్రం ప్రచార ర్యాలీలు రద్దు చేసుకుంటూ సొంత పార్టీకి షాక్ ఇస్తున్నారు. ఇప్పటికే జరగాల్సిన కొన్ని ర్యాలీల్ని విజయ్ రద్దు చేసుకోగా, షెడ్యూలై ఉన్న మరికొన్ని ర్యాలీల్ని కూడా రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించారు. తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. రెండు రోజుల ముందు వరకు ప్రచారానికి అవకాశం ఉంది. ఎన్నికల నోటిఫికేషన్ మార్చి 15న విడుదలైంది. ఈ లెక్కన విజయ్ అనేక నియోజకవర్గాల్లో పర్యటించే అవకాశం ఉంది. కానీ, కొన్ని నియోజకవర్గాల్లో మాత్రమే ర్యాలీలు, సభలకు హాజరవుతున్నారు. విల్లివక్కం, తిరుచిరాపల్లి, పుదుచ్చేరి, టీనగర్, కుడ్డలూర్ వంటి కొన్ని నియోజకవర్గాల్లో ర్యాలీల్ని రద్దు చేశారు. త్వరలో హాజరవ్వాల్సిన ఇంకొన్ని ర్యాలీల్ని కూడా రద్దు చేసుకున్నారు. ఇందులో కొన్నింటికి అనుమతులు కూడా తీసుకున్నారు. అయితే, ప్రచార కార్యక్రమాల రద్దు అంశంపై పార్టీ నుంచి అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. కానీ, పార్టీవర్గాల ప్రకారం ప్రభుత్వం సరైన అనుమతులు ఇవ్వడం లేదని తెలుస్తోంది. ప్రభుత్వం తమ ప్రచార కార్యక్రమాల్ని అడ్డుకుంటోందని టీవీకే ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. ఆయన ర్యాలీలకు సమయం తక్కువగా ఇవ్వడం, సరైన భద్రత ఏర్పాటు చేయకపోవడం వంటివి ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. అలాగే, రవాణాపరమైన సమస్యలు కూడా కారణాలుగా చెబుతున్నారు. ఇక, గత ఏడాది కరూర్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. అందుకే ముందు జాగ్రత్త చర్యగా, ఇలాంటి ఘటనలు జరగకుండా విజయ్ కొన్ని ర్యాలీలు రద్దు చేస్తున్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు టీవీకేకు ప్రధాన ఆకర్షణ విజయ్. అలాంటిది ఆయనే ప్రచారానికి రాకపోవడంతో టీవీకే తరఫున పోటీ చేస్తున్న నేతలు ఇబ్బంది పడుతున్నారు.

# ప్రియుడి సహాయంతో భర్తను హత్య చేయించిన భార్య..

**-దొంగలు కాల్చి చంపినట్లు నమ్మించే యత్నం**



**భోపాల్ ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఒక మహిళ తన ప్రియుడి సహాయంతో భర్తను హత్య చేయించింది. భర్తతో కలిసి బైక్‌పై వెళ్తుండగా దోపిడీ దొంగలు కాల్పులు జరిపి చంపినట్లు నమ్మించేందుకు ప్రయత్నించింది. అయితే పోలీసుల దర్యాప్తులో అసలు విషయం బయటపడింది. మధ్యప్రదేశ్‌లోని భింద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఏప్రిల్ 8న 27 ఏళ్ల నిలేష్ జాతవ్, 23 ఏళ్ల భార్య రూబీ, తన బిడ్డతో కలిసి బైక్‌పై వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు గన్‌తో కాల్పులు జరిపి హత్య చేశారు. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. జమ్నా గ్రామం నుంచి ఖారికాకు బైక్‌పై తిరిగి వెళ్తుండగా తన బ్యాగ్ రోడ్డుపై పడిపోయిందని రూబీ పోలీసులకు తెలిపింది. భర్త నిలేష్ బైక్‌ను ఆపగా రోడ్డుపై పడిన బ్యాగ్ తెచ్చేందుకు తాను వెళ్లినట్లు చెప్పింది. దోపిడీకి ప్రయత్నించిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు తన భర్తను కాల్చి చంపి పారిపోయారని పోలీసులకు వెల్లడించింది. దీంతో గుర్తుతెలియని వ్యక్తులపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మరోవైపు భార్య రూబీ వాంగ్మూలంపై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఆమె గురించి ఆరా తీశారు. బంధువైన 21 ఏళ్ల ప్రియుడు విశాల్ విమల్‌తో ఆమెకు ఏడేళ్లుగా సంబంధం ఉన్నట్లు తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో తమ సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను హత్య చేసేందుకు వారిద్దరూ కలిసి ప్లాన్ చేసినట్లు పోలీసుల దర్యాప్తులో బయటపడింది. ఇందులో భాగంగా రూబీ కావాలనే తన బ్యాగ్‌ను రోడ్డుపై పడేసింది. భర్త నిలేష్ బైక్ ఆపడంతో అక్కడ మాటువేసిన ప్రియుడు విశాల్, అతడి స్నేహితుడు రాజేష్ కుష్వాహ్ కలిసి కాల్పులు జరిపి అతడ్ని హత్య చేసినట్లు నిర్ధారించారు. ఈ మేరకు ఆధారాలు సేకరించిన పోలీసులు రూబీని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. నేరాన్ని అంగీకరించడంతో ఆమెతో పాటు ప్రియుడు విశాల్‌ను అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. నాటు తుపాకీ, ఖాళీ తూటాలు, రిజిస్ట్రేషన్ నంబరు లేని బైక్, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పరారీలో ఉన్న మరో నిందితుడు రాజేష్ అరెస్ట్ కోసం ప్రయత్నిస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# అందమైన టర్కీ అమ్మాయి, బిలియన్ డాలర్లు..

**ఉగాండా ఆర్మీ చీఫ్ వింత డిమాండ్లు**



**కంపాలా: ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉగాండా ఆర్మీ చీఫ్ జనరల్ ముహూజీ కైనెరుగాబా, టర్కీకి రెండు డిమాండ్లు చేశారు. సోమాలియాలోని ఇస్లామిక్ మిలిటెంట్లతో పోరాటానికి ఉగాండా అందించిన దీర్ఘకాలిక సైనిక సేవలకు గాను బిలియన్ డాలర్లు చెల్లించాలని కోరారు. అలాగే టర్కీలోని అందమైన అమ్మాయి తనకు భార్యగా కావాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల కోసం టర్కీకి నెల రోజులు గడువు ఇచ్చారు. వాటిని నెరవేర్చకపోతే ఉగాండా రాజధాని కంపాలాలోని టర్కీ రాయబార కార్యాలయాన్ని మూసివేయడంతో సహా తీవ్రమైన దౌత్యపరమైన పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. కాగా, ఉగాండాను టర్కీ వెన్నుపోటు పొడిచిందని ఆ దేశ ఆర్మీ చీఫ్ ముహూజీ కైనెరుగాబా ఆరోపించారు. అలాగే ఇజ్రాయెల్‌కు తన మద్దతును ఆయన ప్రకటించారు. 'మన దేవుడైన యేసు క్రీస్తు పవిత్ర భూమిని రక్షించడానికి, నా ఆధ్వర్యంలో లక్ష మంది ఉగాండా సైనికులను ఇజ్రాయెల్‌కు పంపడానికి నేను సిద్ధంగా ఉన్నా' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. శనివారం ఈ మేరకు పలు ట్వీట్లు చేశారు. మరోవైపు, ఉగాండా ఆర్మీ చీఫ్ జనరల్ ముహూజీ కైనెరుగాబా పెళ్లి కోసం వింత కోరికలు కోరడం ఇదే తొలిసారి కాదు. 2022లో ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనిని వివాహం చేసుకుంటానని ఆయన ప్రతిపాదించారు. బదులుగా ఆ దేశానికి 100 ఆవులను ఆయన ఆఫర్ చేశారు.

# అమెరికా అర్థంలేని డిమాండ్లే చర్చలు విఫలం కావడానికి కారణం : ఇరాన్



**న్యూఢిల్లీ ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలం కావడంపై ఇరాన్ స్పందించింది. తమ షరతులు అంగీకరించని కారణంగానే చర్చల్లో ఎలాంటి ఒప్పందం కుదరలేదని యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టింది. అమెరికా చేసిన అర్థంపర్థం లేని డిమాండ్లే చర్చలు విఫలమవడానికి కారణమని ఆరోపించింది. యుద్ధం చేసినా తమ నుంచి సాధించలేని డిమాండ్లను వారు శాంతి చర్చల్లో ప్రస్తావించారని విమర్శించింది. ప్రజల జాతీయ ప్రయోజనాల పరిరక్షణ కోసం తమ ప్రతినిధి బృందం 21 గంటలపాటు చర్చలు జరిపిందని ఇరాన్ అధికారిక మీడియా పేర్కొన్నది. ఒప్పందం చేసుకునేందుకు ఇరాన్ ప్రతినిధులు అన్నిరకాలుగా చొరవ తీసుకున్నట్లు తెలిపింది. కానీ, యూఎస్ అర్థంలేని డిమాండ్లు చర్చల విఫలానికి కారణం అయ్యాయని ఆరోపించింది. యుద్ధంతో సాధించలేని డిమాండ్లను అమెరికా చర్చల్లో ప్రతిపాదించిందని ఘనాలోని ఇరాన్ రాయబార కార్యాలయం పేర్కొన్నది. తాము ఆ డిమాండ్లను గట్టిగా తిరస్కరించినట్లు తెలిపింది. హర్మూజ్ జలసంధి మూసే ఉంటుందని ఇరాన్ స్పష్టంచేసిందని, దాంతో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వట్టి చేతులతో వెళ్లిపోయారని ఘనాలోని ఇరాన్ ఎంబసీ వ్యాఖ్యానించింది. పరువు నిలుపుకోవడానికి వారికి మరో మార్గం ఏదీ మిగల్లేదని ఎద్దేవాచేసింది. ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి మాట్లాడుతూ.. ఇరుదేశాల మధ్య అనేక అంశాలపై ఏకాభిప్రాయం కుదిరిందన్నారు. కానీ రెండు కీలక విషయాలాపై విభేదాలు రావడంతో ఒప్పందం కుదరలేదని చెప్పారు. అయితే ఆ రెండు విషయాలు ఏమిటనేది ఆయన స్పష్టం చేయలేదు.

# ఇరాన్‌కు ఆయుధాల సరఫరా అవాస్తవం..

**--తీవ్రంగా ఖండించిన చైనా**



**హైదరాబాద్ ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పశ్చిమాసియాలో యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో చైనా ఇరాన్‌కు ఆయుధాలను సరఫరా చేస్తున్నదన్న అమెరికా ఆరోపణలను ఆ దేశం తీవ్రంగా ఖండించింది. అమెరికా నిఘా వర్గాల నివేదికలు ప్రపంచ దేశాలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని మండిపడింది. తాము ఏ దేశానికి ఆయుధాలు విక్రయించడం లేదని, బాధ్యతాయుతమైన దేశంగా శాంతి చర్చలకే మద్దతిస్తామని చైనా మరోసారి స్పష్టం చేసిందికాగా, అమెరికాతో భీకర యుద్ధం సాగిస్తున్న ఇరాన్‌కు 'గగనతల రక్షణ వ్యవస్థ'ను అందించేందుకు చైనా సిద్ధమవుతున్నదట. రాబోయే కొద్ది వారాల్లో అత్యంత అధునాతన గగనతల రక్షణ వ్యవస్థను ఇరాన్‌కు చైనా సరఫరా చేయవచ్చునని యూఎస్ నిఘా వర్గాలు అంచనా వేశాయంటూ అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దీని ప్రకారం, తక్కువ ఎత్తు, దూరం నుంచి దూసుకొచ్చే క్షిపణులను కూల్చటమన్నది ప్రస్తుత యుద్ధంలో కీలకంగా మారింది. ఈ తరహా దాడుల్ని ఎదుర్కొనేందుకు ప్రత్యేకంగా డిజైన్ చేసిన 'మ్యాన్‌పాడ్స్'ను ఇరాన్‌కు చైనా అందించబోతుందట. సైనికుడు తన భుజంపైన 'మ్యాన్‌పాడ్స్'ను మోస్తూ క్షిపణులను కూల్చవచ్చు.